teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 214 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 5 ఫిబ్రవరి 2026 | పేజీలు : 08 | వెల ₹5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## తెలంగాణ ఈసెట్ షెడ్యూల్ విడుదల

మే 15న ప్రవేశ పరీక్ష.. కీలక తేదీల ప్రకటన

ఈ ఏడాది కూడా ఈసెట్ నిర్వహించనున్న ఓయూ





06

## తెలుగు రాష్ట్రాల్లో హెచ్ఐవీ మరణాల కలకలం

### ఐదేళ్లలో 44 వేల మంది బలి

ఏపీలో 32,642, తెలంగాణలో 11,498 మంది మృతి

రాజ్యసభలో కేంద్రం వెల్లడి




తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): తెలుగు రాష్ట్రాల్లో హెచ్ఐవీ ముప్పు మరోసారి ఆందోళన కలిగిస్తోంది. గడిచిన ఐదేళ్ల ఈ వైరస్ బారిన పడి మృత్యువాత పడిన వారి సంఖ్య టెన్షన్ పెట్టిస్తోంది. ఈ విషయంలో తాజాగా కేంద్రం వెల్లడించిన గణాంకాలు షాక్‌కు గురి చేస్తున్నాయి. 2020–2024 మధ్య ఐదేళ్లలో రెండు తెలుగు రాష్ట్రాల్లో 44,140 మంది హెచ్ఐవీ బాధితులు

మిగతా 2 లో

## సైబర్ నేరగాళ్లకు అడ్డాగా మ్యాట్రిమోనియల్ సైట్లు




షాదీ డాట్ కామ్ ఫౌండర్‌పై 8 వారాల పాటు కఠిన చర్యలు

సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు

అనుపమ్ మిట్టల్‌కు ఊరట

02



మేడారంలో కిటకిటలాడుతున్న భక్తులు

## తిరుగు వారం.. పోటెత్తిన భక్తజనం

### జాతర ముగిసినా.. "మేడారం గడ్డపై భక్తుల తాకిడి"

- వాహనాలతో నిండిపోయిన ప్రధాన రహదారులు
- నియంత్రణలో నిమగ్నమైన పోలీసులు
- నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించుకున్న భక్తజనం



కిక్కిరిసిన భక్తులతో ట్రాఫిక్ జామ్

02

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర 'సమ్మక్క- సారలమ్మ' జాతర ముగిసినా, మేడారం గడ్డపై భక్తుల తాకిడి ఏమాత్రం తగ్గలేదు. జాతర ముగిసిన అనంతరం వచ్చే మొదటి బుధవారం తిరుగు వారం కావడంతో వనదేవతల దీవెనల కోసం భక్తులు లక్షలాదిగా తరలివస్తున్నారు. దీంతో మేడారం పరిసర ప్రాంతాలన్నీ వనదేవతల నామస్మరణతో మారుమోగుతున్నాయి.

## కేసీఆర్ జాతిపిత ఎలా అవుతారు..?

### సోనియా గాంధీ తెలంగాణ తల్లి

మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలకు డిపాజిట్లు రావు

నల్గొండ గడ్డపై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు



నల్గొండ, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలకు డిపాజిట్లు కూడా రావని సీఎం రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు. బుధవారం

మిగతా 5 లో

## ఫోన్ ట్యాపింగ్ దర్యాప్తులో క్లైమాక్స్

- విచారణ పూర్తికి సిట్ చీఫ్ సజ్జనార్ ఆదేశం
- కీలక సాక్ష్యాధారాల సేకరణ పూర్తి
- ముగింపు దశకు చేరుకున్న సిట్ దర్యాప్తు



హైదరాబాద్, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు కీలక దశకు చేరుకుంది. ఇప్పటికే పలువురు అధికారులను ప్రశ్నించిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్), ఇప్పుడు తుది అడుగులు వేస్తోంది. డిసెంబర్ నుంచి సిట్ విచారణ వేగవంతం

మిగతా 5 లో

## ఎమ్మెల్యే సంజయ్‌కు స్పీకర్ క్లీన్‌చిట్

ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అన్న కవిత

నేను బీఆర్ఎస్సే అంటున్న ఎమ్మెల్యే



హైదరాబాద్, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): పార్టీ ఫిరాయింపుల కేసులో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ క్లీన్‌చిట్ ఇవ్వడం ప్రజాస్వామ్యానికే

మిగతా 6 లో




## రేవంత్ రెడ్డి ఒక బినామీ ముఖ్యమంత్రి

దివాళా తీసిన కంపెనీకి భారీ ప్రాజెక్టులు ఎలా ఇచ్చారు

కేఎల్ఎస్ఆర్ కుంభకోణంపై కేటీఆర్ సంచలన ఆరోపణలు

06

## పవన్ కళ్యాణ్‌పై కాంగ్రెస్ విమర్శలు




తెలంగాణ జనసేన స్ట్రాంగ్ కౌంటర్

రెండు రాష్ట్రాల మధ్య మొదలైన పొలిటికల్ హీట్

మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు

05

## విద్యుత్ వినియోగదారులకు శుభవార్త

3 రోజుల్లోనే కొత్త కనెక్షన్

అమల్లోకి వచ్చిన కేంద్ర సవరణ నిబంధనలు

06



## ప్రజల ముంగిట్లోకి హైడ్రా

ఇక ప్రతి శనివారం ఫోన్-ఇన్

ఆక్రమణలపై నేరుగా కమిషనర్‌కే ఫిర్యాదు చేయండి



హైదరాబాద్, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిరాటంకంగా కొనసాగిస్తున్న హైడ్రా ఇప్పుడు మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రతి శనివారం ఫోన్-ఇన్

మిగతా 6 లో

# తిరుగు వారం.. పోటెత్తిన భక్తజనం



మేడారం, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర 'సమ్మక్క- సారలమ్మ' జాతర ముగిసినా, మేడారం గద్దెపై భక్తుల తాకిడి ఏమాత్రం తగ్గలేదు. జాతర ముగిసిన అనంతరం వచ్చే మొదటి బుధవారం తిరుగు వారం కావడంతో వనదేవతల దీవెనల కోసం భక్తులు లక్షలాదిగా తరలివస్తున్నారు. దీంతో మేడారం పరిసర ప్రాంతాలన్నీ వనదేవతల నామస్మరణతో మారుమోగుతున్నాయి.

### కిక్కిరిసిన రహదారులు - భారీగా ట్రాఫిక్ జామ్

జాతర ప్రధాన ఘట్టాలు ముగిసినప్పటికీ, మొక్కులు చెల్లించుకోవడానికి ఊరువాడ ఏకమై మేడారానికి కదులుతోంది. భక్తుల రాకతో మేడారానికి దారితీసే ప్రధాన రహదారులన్నీ వాహనాలతో కిక్కిరిసిపోయాయి. పలు చోట్ల కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి స్వల్ప ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పోలీస్ యంత్రాంగం రంగంలోకి దిగి ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టింది.

### పుణ్య స్నానాలు.. నిలువెత్తు బంగారం

బుధవారం తెల్లవారుజాము నుంచే భక్తులు జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించి తల్లుల గద్దెల వద్దకు చేరుకుంటున్నారు. వన దేవతలకు ప్రీతిపాత్రమైన 'బంగారం' (బెల్లం), ఒడి బియ్యం సమర్పించి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకుంటున్నారు. గద్దెల ప్రాంగణం భక్త జనసందోహంతో కోలాహలంగా మారింది.



గద్దెలకు వెళ్లే మార్గంలో ట్రాఫిక్ జామ్

### కన్నేపల్లిలో ప్రత్యేక పూజలు - ఆలయ శుద్ధి

తిరుగువారం సందర్భంగా వన దేవతల పూజారులు కన్నేపల్లి ఆలయంలో ప్రత్యేక శుద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవార్లకు ధూప, దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం, జాతరలో ఉపయోగించిన పూజా సామాగ్రిని, పట్టు వస్త్రాలను సంప్రదాయబద్ధంగా భద్రపరిచారు.

### అప్రమత్తమైన అధికార యంత్రాంగం

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది.

పారిశుధ్యం: జాతర తర్వాత పేరుకుపోయిన వ్యర్థాలను పారిశుధ్య కార్మికుల ద్వారా ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారు.

ఆరోగ్యం: అంటువ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ చల్లడం, తాగునీటి సరఫరా వంటి చర్యలను అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

భద్రత: తోపులాటలు జరగకుండా గద్దెల వద్ద కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు.

"జాతర ముగిసినా భక్తుల ఉత్సాహం చూస్తుంటే మేడారం వైభవం ఇప్పుడే మొదలైందా అన్నట్లుగా ఉంది" అని స్థానికులు పేర్కొంటున్నారు.









# సైబర్ నేరగాళ్లకు అడ్డాగా మ్యాట్రిమోనియల్ సైట్లు

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): ఇటీవల ఆన్‌లైన్ మ్యాట్రిమోనియల్ అయిన రాష్ట్రుఘుంఅ.ఎశీఎ వేదికగా వరుసగా జరుగుతున్న సైబర్ నేరాలు, మోసాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆన్‌లైన్ మ్యాట్రిమోనియల్ ప్లాట్‌ఫామ్ లు సైబర్ నేరగాళ్లకు అడ్డాగా మారుతున్నాయని ఈ కేసు విచారణ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వివరాల్లోకి వెళితే కొద్ది రోజుల క్రితం షాదీ డాట్ కామ్ వేదికగా జరిగిన ఒక భారీ మోసం కేసులో ఆ సంస్థ ఫౌండర్ అనుపమ్ మిట్టల్‌పై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఆ నేపథ్యంలో వారు సుప్రీం కోర్టును ఆశ్రయించగా అత్యున్నత న్యాయస్థానం క్షుణ్ణంగా పరిశీలించింది. మ్యాట్రిమోనియల్ సైట్లు వినియోగదారుల వివరాలను సరిగ్గా వెరిఫై చేయకపోవడం వల్ల సైబర్ నేరగాళ్లకు మార్గం సులువుగా మారుతోందని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు.




### ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు

కొద్ది రోజుల క్రితం రాజమహేంద్రవరానికి చెందిన జోగాడ వంశీకృష్ణ అనే వ్యక్తి, షాదీ డాట్ కామ్‌లో యానాం ఎమ్మెల్యే ఫోటోతో ఫేక్ ప్రొఫైల్ సృష్టించాడు. తనను తాను సంపన్న వ్యాపారవేత్తగా పరిచయం చేసుకుని, జూబ్లీహిల్స్‌కు చెందిన ఓ మహిళా డాక్టర్‌ని పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. అనంతరం అతనిపై ఆమెకు పూర్తి నమ్మకం వచ్చిన తర్వాత అసలు గేమ్ మొదలు పెట్టాడు. తన ఆస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లు, బ్యాంక్ అకౌంట్లు ప్రస్తుతం జప్తులో ఉన్నాయని నమ్మించి మహిళా డాక్టర్ వద్ద రూ. 11 లక్షలు వసూలు చేశాడు. కొద్ది రోజుల తర్వాత మహిళా డాక్టర్ తన డబ్బులు తిరిగి అడగ్గా ఆమెను బెదిరించాడు. ఫోటోలు మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెడతానని దబాయించాడు. దీంతో ఆమె మోసపోయినట్టు గుర్తించి పోలీసులను ఆశ్రయించగా నిందితుడి అసలు రంగు బయపడింది. అనంతరం కేసు నమోదు చేసిన పోలీసులు వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు గాను నిందితుడితో పాటు షాదీ డాట్ కామ్ యాజమాన్యం పై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు.

### హైకోర్టుకు సుప్రీంకోర్టు ఆదేశం

ఫ్రాడ్ కేసులో నిందితుడితో పాటు షాదీ డాట్ కామ్ యజమానిపై కేసు నమోదైంది. దీంతో తనపై ఉన్న ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని అనుపమ్ మిట్టల్ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. అతని పిటీషన్‌ను తెలంగాణ హైకోర్టు తిరస్కరించింది. అయితే, దీనిపై పునఃసమీక్ష జరపాలని, అంశాల వారీగా స్వతంత్ర నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు తెలంగాణ హైకోర్టును ఆదేశించింది. అలాగే అనుపమ్ మిట్టల్‌పై రాబోయే ఎనిమిది వారాల పాటు ఎటువంటి కఠిన చర్యలు (అరెస్ట్ వంటివి) తీసుకోకూడదని ధర్మాసనం మధ్యంతర రక్షణ కల్పించింది.

దీంతో పాటుగా ఇంటర్మీడియరీ సంస్థలు తమ ప్లాట్‌ఫారమ్‌లపై జరిగే నేరాలను అడ్డుకోవడంలో మరింత బాధ్యతాయుతంగా ఉండాలని కోర్టు సూచించింది. ఈ కేసులో సుప్రీం తీర్పుతో మ్యాట్రిమోనియల్ సైట్స్ వెరిఫికేషన్ ప్రక్రియలపై తీవ్రమైన చర్చ మొదలైంది. ఇకపై ఇటువంటి సంస్థలు తమ వినియోగదారుల భద్రత విషయంలో మరింత కఠినమైన నిబంధనలు పాటించాల్సిన అవసరం ఉందని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.


# తెలుగు రాష్ట్రాల్లో "హెచ్ఐవీ మరణాల కలకలం"

మొదటి పేజీ తరువాయి

మరణించారని కేంద్ర మంత్రి అనుప్రియ పటేల్ తాజాగా రాజ్యసభలో సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ఇందులో ఏపీలో 32,642 మంది, తెలంగాణలో 11,498 మంది ఉన్నారని పేర్కొన్నారు. ఇదే కాలంలో దేశవ్యాప్తంగా 1.81 లక్షల మంది హెచ్ఐవీ బాధితులు మరణించారని తెలిపారు.


### ఆ రంగంలో వైరస్ వ్యాప్తి జోరు:

ఇదిలా ఉంటే దేశవ్యాప్తంగా ఐటీ రంగంలో హెచ్ఐవీ వైరస్ విస్తృతంగా వ్యాపిస్తున్నట్లు జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (న్యాకో) గతేడాది హెచ్చరించింది. ఐటీ రంగంలో విదేశీ తరహా ఆధునిక జీవన శైలికి అలవాటు పడటం హెచ్ఐవీ వ్యాప్తి పెరగడానికి కారణం అవుతోందని అన్ని రాష్ట్రాల ఎయిడ్స్ నియంత్రణ సొసైటీలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అలాగే ఈ రంగానికి సంబంధించి హెచ్ఐవీ పరీక్షల సంఖ్యను పెంచాలని తెలిపింది. ఇక తెలంగాణలో హెచ్ఐవీ సంక్రమణ రేటు క్రమంగా తగ్గుతోందని గతంలో తెలంగణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వెల్లడించింది. 2024 లో హెచ్ఐవీ సంక్రమణ రేటు 0.44 ఉంటే అది కాస్త 2025 నాటికి 0.41 కు తగ్గిందని పేర్కొంది.



# బిఆర్ఎస్‌లో చేరిన బీజేపీ అభ్యర్థి

**మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీకి భారీ షాక్**



పరకాల, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): పరకాల మున్సిపాలిటీ 14వ వార్డు బీజేపీ అభ్యర్థి బొల్లెద్ల సుష్మ కృపేందర్ బీజేపీ పార్టీకి రాజీనామా చేసి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ సమక్షంలో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) లో చేరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేతలు వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో పరకాల పట్టణ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు అందించిన పారదర్శక పాలనకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు సుష్మ కృపాకర్ పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ, పరకాలలో బిఆర్ఎస్ బలం రోజురోజుకు పెరుగుతుందని, ఇతర పార్టీల నాయకులు స్వచ్ఛందంగా బిఆర్ఎస్‌లో చేరడం ప్రజల విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోవద్దు గోసపడొద్దు



పరకాల, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన ఇంటింటి ప్రచారంలో పాల్గొని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ,విశ్రాంత ఐపీఎస్ అధికారి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, మున్సిపాలిటీ ఎన్నికల కో ఆర్డినేటర్,మాజీ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి కోరారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటుచేసిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో సాధ్యంకాని హామీలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శించారు. ఓట్లకోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను ఆరు గ్యారెంటీలు ఎక్కడ అని నిలదీయాలన్నారు. ప్రజలారా ఆలోచించండి కాంగ్రెసోళ్ల మాయమాటలు నమ్మి మల్లోసారి మోసపోయి గోసపడొద్దు. బిఆర్ఎస్ పాలనలో ఎట్లుండే ఇప్పుడెట్లున్నది ఆలోచించండి. పరకాల పట్టణ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే ఒక్కపైస పనిచేయలేదు. బిఆర్ఎస్ హయాంలో చేసిన పనులకు రంగులేసి మేమే చేసినామని గప్పాలు గొడుతున్నారు. వాళ్లేని మోసపూరిత మాటలు చెప్పిన ప్రజలు నమ్మే స్థితిలో లేరు. ప్రజలు బిఆర్ఎస్ వైపే ఉన్నారు. ఎప్పుడెప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని దింపుతామని ప్రజలు వేచి చూస్తున్నారన్నారు. ప్రజల ఆశీస్సులతో పరకాల గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 4, 5, 16, 17, 18, 19 వార్డుల బిఆర్ఎస్ అభ్యర్థుల, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 17వ, 4వ వార్డులో అభ్యర్థి గెలుపుకొరకు గండ్ర జ్యోతి ప్రచారం



భూపాలపల్లి, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు సుభాష్ కాలనీ మరియు 4వ వార్డు రాజీవ్ నగర్, కార్లమార్క్స్ కాలనీలో ప్రతి ఇంటికి వెళ్ళి బిఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థులు బేతోజు వజ్రమణి మరియు తాళ్ళపల్లి శశికాంత్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించిన వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్, భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి.



# ఘనంగా వన దేవతల తిరుగువారం పండుగ

**అమ్మవార్లను దర్శించుకున్న 5లక్షల మంది భక్తులు**

**5 వేల మంది కార్మికులతో నిరంతరం పారిశుధ్య పనులు**

**రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)**



తాడ్వాయి, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): బుధవారం ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర తిరుగువారం పండగ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ లతో కలిసి అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ ఎస్పీ లతో కలిసి జాతర చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశీలించి నిరంతరం పారిశుధ్య పనులు చేపట్టాలని స్వచ్ఛమైన మేడారం గ్రామాన్ని గ్రామస్తులకు అందించే విధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ బుధవారం మేడారం జాతర తిరువారం పండుగ ఘన నిర్వహించుకోవడం జరిగిందని సుమారు 5 లక్షల మంది భక్తులు వనదేవతలను దర్శించుకున్నారని తెలిపారు. ప్రధాన జాతర ముగిసిన అనంతరం కూడా భక్తుల రద్దీ కొనసాగుతున్న నేపథ్యం లో వారందరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా తాగునీరు,శానిటేషన్ గానీ రవాణా సౌకర్యం ఎటువంటి లోపం లేకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. 2026 మేడారం మహా జాతరకు సుమారు రెండు కోట్ల మందికి పైగా భక్తులు వచ్చారని ఇంకా వారం రోజులపాటు భక్తుల రద్దీ కొనసాగుతుందని పేర్కొన్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి,డీఎస్పీ,ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలే మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపునకు కృషి

**మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తున్నాం**



పరకాల, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 6, 7,8 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు ప్రచారాన్ని నిర్వహించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి. బుధవారం పరకాల మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా 6,7,8 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపునకు టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య మరియు మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతితో కలిసి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలే మున్సిపాలిటీ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి పరకాల పట్టణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ప్రజలు మెచ్చే నాయకుల్ని ఎన్నుకుందామని తెలిపారు. పరకాల పట్టణానికి పూ-ర్వవైభవం తీసుకురావడానికి ఒక్కొక్కటిగా పనులు చేసుకుంటూ పోతున్నామన్నారు. రాజుపేటలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పరకాల పట్టణానికి కనీస సౌకర్యాలు పెంపొందించేందుకు కృషి చేస్తానని అన్నారు. డిపిఆర్ వ్యవస్థతో పట్టణాన్ని అభివృద్ధి చేసుకుందాం అని సీసీ రోడ్లు, త్రాగునీరు, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఐక్యమత్యంతో పనిచేసి, పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని, అలాగే కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ పాలకుల వల్ల ధనిక రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 రూ గ్యాస్ సిలిండర్, రెండు లక్షలలోపు రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణీ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు తదితర సంక్షేమ పథకాల అందిస్తున్నామని తెలిపారు.


# ప్రజలను ముంచే పని మేమెప్పుడూ చేయం

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి**



భూపాలపల్లి, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పిల్లలమర్రి శారద నారాయణ మరియు 16వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జ్యోతుల మంజులని గెలిపించాలంటు ప్రచారం నిర్వహించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా నిజాయితీతో, నిబద్ధతతో ఈ ప్రాంత అభివృద్ధి కోసం పని చేశాం. రాబోయే సంవత్సరాల్లో కూడా అవినీతికి తావు లేకుండా పనిచేస్తానని మాట ఇస్తున్నాం. అందుకే మీ అందరి ఆశీర్వాదం అవసరం. భూమి పట్టాల విషయంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే స్పష్టంగా చెప్పా, ప్రైవేట్ పట్టా భూముల విషయంలో, పట్టాదారులను ఒప్పించి ప్రభుత్వానికి గిఫ్ట్ డీడ్ ఇచ్చి, ఎమ్మార్వో ద్వారా మీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయిస్తామని చెప్పడం జరిగింది ఆ దిశగా పనిచేసినం, త్వరలోనే వాళ్ళని ఒప్పించి మీకు పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలవడానికి ప్రస్తుత ఎమ్మెల్యే ఉట్టిగానే పట్టాలు వస్తాయి అన్న మాటలు నమ్మి నాడు ఆయనను గెలిపించారు. ఆయన గెలిచిన దగ్గర నుండి నిన్న ఓట్లు అడగడానికి వచ్చాడు తప్ప ఇప్పటి వరకు ఎవరు ముందుకు రాలేదు. సోదరిమణి పిల్లలమర్ర శారద నారాయణ గత పది ఏండ్లు మీకు నిజాయితీగా నిబద్ధతతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఎలాంటి అవినీతికి తావు లేకుండా పనిచేయడం జరిగింది. ఈ రకంగా చెప్పుకుంటూ పోతే అనేక కార్యక్రమాలు చేసింది మేము మా హయాంలోనే భూపాలపల్లి అభివృద్ధి చెందింది. 16వ వార్డుకి చేరువలో బస్ డిపో, డిగ్రీ కాలేజీ మరియు దుర్వాసనతో ఉండే స్థలానికి అన్ని హంగులతో ఇండోర్ స్టేడియం, స్విమింగ్ పూల్, ఆడిటోరియం నిర్మాణం చేపట్టి ఈ ప్రాంత అభివృద్ధికి కృషిచేశాం. సుభాష్ కాలనీలోని రామాలయంలో స్వామి వారికీ నా సొంత ఖర్చులతో ఆభరణాలు చేయించిన, భక్తుల సౌకర్యార్థం బోరు, ఫ్లోర్ వేయడం జరిగింది. భూపాలపల్లి నియోజకవర్గం లో ఎక్కడ గుడి కట్టిన నా యొక్క సహాయ సహకారాలు చేయడం జరిగింది. అంతే కాకుండా శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుడిగా భూపాలపల్లి మంజూరునగర్ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని చరిత్రలో నిలిచిపోయే విదంగా నిర్మించి, స్వామి వారిని ప్రతిష్టించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న వేళ కొందరు దుర్మార్గులు ఆలయం పై కేసులు పెట్టడం జరిగింది. కేసులు పెట్టడం,ప్రజలను మభ్య పెట్టడం,కార్యకర్తలను మీ హయాంలో ఏం జరిగింది ఇక్కడ అభివృద్ధి పనులకు మంజూరు చేసిన నిధులు నీ ఊరికి తరలించక పోయావు తప్ప కొత్తగా నిధులు తెచ్చింది లేదు కానీ శిలాఫలకాలు మాత్రం ఒక్క 100 వేసి, భూపాలపల్లిలో కాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందని భయంతో మంత్రులను పిలిపించుకునే, ఇగ రేపో మాపో తొండలు జోరగొట్టేటోడు, పేగులు తీసి మేడలో వేసుకునే, కండ్లు పీకి గోళీలు ఆడే పగటి వేశగాడు కూడా వస్తున్నాడంట జర ప్రజలు జాగ్రత్తగా ఉండాలి ఒక్క సారి మోసపోయం మన బతుకులు రోడ్డు మీద పడ్డాయ్ మళ్ళీ వాళ్ళ దొంగ మాటలు నమ్మి మోసపోతే ఈ సారి మనం ఏమైపోతామో ఒక్కసారి ప్రజలు ఆలోచించండి. మన భూపాలపల్లి జిల్లా ఉండాలన్న, భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి జరగాలన్న, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కావాలన్న బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే అందుకు సమాధానం అని తెలియచేస్తూ 3వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్ధిగా పోటీచేస్తున్న పిల్లలమర్రి శారద నారాయణని మరియు 16వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న జ్యోతుల మంజులని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# బూత్ లెవెల్ ఏజెంట్లకు అవగాహన కార్యక్రమం





హనుమకొండ జిల్లా, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన బూత్ లెవెల్ ఏజెంట్లకు ఓటర్లకు సంబంధించిన అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఓటర్ల జాబితా ఆధారంగా పోలింగ్ కేంద్రాల వారిగా బిఎల్వోలతో బూత్ లెవెల్ ఏజెంట్లు కలిసి ఇంటింటికి వెళ్లి నూతన ఓటర్ల జాబితా ను పరిశీలించాలని మాస్టర్ ట్రైనర్ గా వ్యవహరించిన కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్ తెలియజేశారు. ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్లు, మరణించిన ఓటర్లు, ఒక వ్యక్తికి ఒకటికి మించి మరొక ఓటు ఉన్నవారిని గుర్తించాలన్నారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండాలన్నారు. ఓటర్ల జాబితాకు సంబంధించి నియోజకవర్గంలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ -ఎస్ఐఆర్ ) ప్రక్రియకు బూత్ లెవెల్ ఏజెంట్లు సహకరించాలన్నారు. నూతన ఓటర్ల నమోదు, విదేశాలలో ఉన్న వారికి ఓటు హక్కు కల్పించే విధానం, తదితర అంశాలను ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్ వివరించారు. ఈ సమావేశంలో హనుమకొండ, కాజీపేట తహసీల్దార్లు రవీందర్ రెడ్డి, రాజు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఇ. వి. శ్రీనివాస్ రావు, కార్పొరేటర్లు, బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు పటిష్ఠ ఏర్పాట్లు

## కోటంచ దేవాలయంలో ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): 8వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బుధవారం కోటంచలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సంకీర్త్ కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ ముందుగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు, పూజారులు సంప్రదాయ ఆలయ మర్యాదలతో వడివట్టం కట్టి ఘన స్వాగతం పలికారు. భద్రత, ట్రాఫిక్, మౌలిక సదుపాయాలపై సమీక్ష

అనంతరం దేవాలయ పరిసరాల్లో సీఎం పర్యటనకు సంబంధించి భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, పారిశుద్ధ్యం, త్రాగునీటి సదుపాయాలు, విద్యుత్ సరఫరా తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం పర్యటన సందర్భంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ప్రతి సెక్టార్ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమిస్తామని తెలిపారు. దేవాలయాన్ని సుందరంగా అలంకరించాలని, పటిష్ఠమైన బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అదనపు పారిశుద్ధ్య సిబ్బందిని నియమించి ముమ్మరంగా శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని, విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా అందించాలన్నారు. ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ సీఎం పర్యటన దృష్ట్యా నాలుగు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు సౌకర్యంగా దారి సూచించే సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. సీఎం పర్యటనలో భాగంగా హెలిప్యాడ్ ఏర్పాటు స్థలాన్ని జిల్లా కలెక్టర్, ఎస్పీ ముందుగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ హరికృష్ణ, విద్యుత్తు శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, ఆర్‌డబ్ల్యుఎస్ ఈ శ్వేత, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, ఆలయ ఈఓ మహేష్, తహసీల్దార్ శ్వేత, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, ఎంపిఓ రామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలి

**ఎన్నికల నిర్వహణపై హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాట.**

**అభ్యర్థులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలి**



మహబూబాబాద్ జిల్లా, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): బుధవారం మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యాం ప్రసాద్ లాల్ ఐఏఎస్, జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఎన్నికల కాల్ సెంటర్, మీడియా సెంటర్, పరిశీలించారు. ఎన్నికల నిర్వహణపై ఎలాంటి సమస్యలు సలహాలు సూచనలు ఉన్న కలెక్టరేట్లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ హెల్ప్ డేస్ ఫోన్ నెంబర్ 7995074803 లో సంప్రదించాలని ప్రత్యేక హోదాల అధికారి హనుమ నాయక్, నిత్యం షిఫ్టులవారీగా సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. మీడియా సెంటర్ లో నిత్యం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా వచ్చే వార్తలు , (పెయిడ్ న్యూస్) లను గమనిస్తూ ఉండాలని, పోటీ చేసే అభ్యర్థులు మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ, ద్వారా ముందస్తు ప్రచార అనుమతులను తీసుకోవాలని, ఎస్ఎస్టి, విఎస్టి, ఎంసీసీ, ఎంసీఎంసీ, ఎఫ్ఎస్టి, అకౌంటింగ్, కంట్రోల్ రూమ్ తదితర విభాగాలు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం, మూడు పోలింగ్ కేంద్రాలు, సాంఘిక సంక్షేమ శాఖ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన కౌంటింగ్, రిసెప్షన్, స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. ఎన్నికల కమిషన్ సూచించిన నిబంధనలు, రూల్స్ ప్రకారం పక్కాగా ఏర్పాట్లు చేయాలని, పోలింగ్ కేంద్రాలు పంపిణీ కేంద్రాలు రిసెప్షన్ తదితర ప్రదేశాలలో పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా భోజనం, త్రాగునీరు, టెంట్లు, చైర్స్, టేబుల్స్, వాహన సదుపాయం, మెడికల్ క్యాంపు, ఏర్పాటు చేయాలని, సూచించారు. అబ్జర్వర్ వెంట అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, కాల్ సెంటర్ నోడల్ అధికారి హనుమ నాయక్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, డిఈ ఉపేందర్, టిపిఓ సాయిరాం, అబ్జర్వర్ నోడల్ అధికారి క్రీష్ణవేణి, ఎం.సి.ఎం.సి నోడల్ అధికారి రాజేంద్రప్రసాద్, ఎన్నికల విభాగం సిబ్బంది కృష్ణ ప్రసాద్, తదితరులు ఉన్నారు.

# ఎన్నికల వ్యయ నియంత్రణపై సమీక్ష సమావేశం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వ్యయ నియంత్రణను పకడ్బందీగా అమలు చేయాలనే ఉద్దేశంతో వ్యయ పరిశీలకురాలు లావణ్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో ఏఈఓలు, ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, వీఎస్టీ, వీవీటీ బృందాలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, అక్రమ నగదు, మద్యం, బహుమతులు, ఇతర ప్రలోభకారక వస్తువుల నియంత్రణపై చేపడుతున్న చర్యలను సమగ్రంగా సమీక్షించారు. ఆయా బృందాలు తమ పరిధిలో నిర్వహిస్తున్న తనిఖీలు, చెక్‌పోస్టుల పనితీరు, పట్టుబడిన కేసులు, నమోదు చేసిన నివేదికల వివరాలను అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ లావణ్య మాట్లాడుతూ, ఎన్నికల వ్యయంపై నిరంతర నిఘా కొనసాగించాలని, ప్రతి తనిఖీ మరియు పట్టుబాటు వివరాలను తక్షణమే సంబంధిత ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. బృందాల మధ్య సమన్వయం పెంచుకొని సమర్థవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన మాట్లాడుతూ, ఫీల్డ్ స్థాయిలో పనిచేస్తున్న బృందాలు మరింత అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద రవాణా, కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, అయితే ఎన్నికల నిబంధనల అమలులో ఎలాంటి సడలింపులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత ఎన్నికల అధికారులు, విభాగాధిపతులు, ఏఈఓలు మరియు పర్యవేక్షణ బృందాల సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా తెలంగాణ సామజిక న్యాయ దినోత్సవం

**జిల్లా,మండల, గ్రామ స్థాయిలో ప్రతిజ్ఞ చేసిన అధికారులు**

**సామాజిక న్యాయం, సమానత్వం, సమ్మిళిత అభివృద్దే లక్ష్యం**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగాం జిల్లా, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): అసమానతలకు, వివక్ష లేకుండా సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించడమే తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం తెలంగాణ సామజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎన్.ఎల్.నరసింహారావు అద్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు. ముందుగా అందరితో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవ ప్రతిజ్ఞ ను చేపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు సమానత్వం, సాధికారత పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. సమాజంలో వివక్షలు, అసమానతలు, వర్గాభేదలు లేకుండా చూడాలని, రాజ్యాంగంలోని హక్కులు, బాద్యతలు అందరికి అందాలని, బలహీన వర్గాలకు సమన అవకాశాలు ఇవ్వాలని, సామజిక న్యాయం అణగారిన వర్గాలకు అందేలా జిల్లా లోని అన్ని శాఖల అధికారులు ఈ అంశం పై అందరికి అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం కలెక్టరేట్ లో పని చేసే హౌస్ కీపింగ్ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమర్, బెన్ షాలోమ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది హాజరయ్యారు.

# సమాన అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన అభివృద్ధి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం రేగొండ మహాత్మా జ్యోతి భా పూలే బాలుర గురుకుల పాఠశాలలో నిర్వహించిన సామాజిక న్యాయ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా బిఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతి బా పూలే చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాలు, మహిళలు, దివ్యాంగులు, వెనుకబడిన తరగతుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. సామాజిక న్యాయం ద్వారా సమానత్వం, సమాన అవకాశాలు, గౌరవప్రదమైన జీవనం సాధ్యమవుతాయని తెలిపారు. ప్రతి పౌరుడు చట్టపరమైన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. వివక్షకు తావు లేకుండా సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. అనంతరం సామాజిక న్యాయం పాటింపుపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ హరికృష్ణ, సహాయ బిసి సంక్షేమ అధికారి క్రాంతి కిరణ్, తహసీల్దార్ శ్వేతా, ఎంపిడిఓ వెంకటేశ్వర రావు, డిసిఓ స్వప్న, ప్రిన్సిపాల్ అపర్ణ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పలు విద్యా సంస్థల్లో సామాజిక న్యాయ దినోత్సవ కార్యక్రమాలు





వరంగల్ జిల్లా, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం వరంగల్ జిల్లాలోని పలు విద్యా సంస్థల్లో కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. రాయపర్తి మండలంలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్, యాకుబ్‌పురా గ్రామంలోని తెలంగాణ గిరిజన బాలుర సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, మూడుచెక్కలపల్లి గ్రామంలోని ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ ఉన్నత పాఠశాల తదితర పాఠశాలల్లో రాష్ట్ర సామాజిక న్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సామాజిక న్యాయం, సమానత్వం, సమగ్ర అభివృద్ధిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సామాజిక న్యాయం అనేది కేవలం చట్టాల పరంగా మాత్రమే కాకుండా, రోజువారీ జీవితంలో ఆచరించాల్సిన విలువగా మారాలని వక్తలు తెలిపారు. విద్యార్థి దశ నుంచే సమానత్వ భావన, పరస్పర గౌరవం, సహకారం వంటి విలువలు అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని వారు సూచించారు. కార్యక్రమంలో భాగంగా సామాజిక న్యాయంపై ఉపన్యాసాలు, ప్రతిజ్ఞ కార్యక్రమం, నిర్వహించి విద్యార్థుల్లో సామాజిక బాధ్యతపై అవగాహన పెంపొందించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలతో సహా సమాజంలోని అన్ని వర్గాలు సమానమేనని, ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించడమే సామాజిక న్యాయమని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఈ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తోందని, భవిష్యత్ తరాలు సామాజిక సమానత్వాన్ని కాపాడేలా తయారవ్వాలనే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.బీఈ కార్యక్రమాల్లో ఆయా విద్యా సంస్థల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, వార్డెన్లు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# డిఫాల్ట్ రైస్ మిల్లులపై రెవెన్యూ రికావరి ఆక్ట్‌పై సమీక్ష



వరంగల్ జిల్లా, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టరేట్లో బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి కలిసి డిఫాల్ట్ రైస్ మిల్లులపై రెవెన్యూ రికావరి ఆక్ట్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. పౌర సరఫరాల శాఖ ద్వారా రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు పంపించి, మిల్లింగ్ చేసి బియ్యాన్ని తిరిగి పౌర సరఫరాల సంస్థకు అప్పగించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా బియ్యం సరఫరా చేయని మిల్లర్లను డిఫాల్ట్ మిల్లర్లుగా గుర్తించడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్న 30 డిఫాల్ట్ రైస్ మిల్లులకు సంబంధించి మిల్లు యజమానులు మరియు భాగస్వాముల ఆస్తుల పూర్తి వివరాలను సమర్పించాలని సంబంధిత తహసిల్దార్లకు ఆదేశించారు. మిల్లు యజమానులు మరియు భాగస్వాములకు సంబంధించిన ఆస్తులను వేరే వ్యక్తులకు రిజిస్ట్రేషన్ చేయకుండా ఉండేలా సంబంధిత సబ్ రిజిస్ట్రార్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. డిఫాల్ట్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వానికి రావాల్సిన బియ్యం లేదా దాని విలువను తప్పనిసరిగా రికవరీ చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా పౌర సరఫరాల శాఖ అధికారులు కఠిన పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో వరంగల్ ఆర్డీవో సుమ, డీఎం సివిల్ సప్లై. సంధ్యారాణి , డీసీఎస్ఓ కిష్టయ్య, సంబంధిత మండలాలతో తాసిల్దార్లు, సబ్ రిజిస్టార్లు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ వారసత్వ వైభవం

**అడుగులో అడుగు కలుపుదాం**

**ఫిబ్రవరి 22న రాపిడో హైదరాబాద్ హెరిటేజ్ రన్**




హైదరాబాద్, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ నగరంలోని అపూర్వమైన సాంస్కృతిక వారసత్వాన్ని, నగర గర్వాన్ని ప్రతిబింబించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక 'రాపిడో హైదరాబాద్ హెరిటేజ్ రన్' (వారసత్వ పరుగు)ను ప్రకటించింది. రాష్ట్ర పర్యాటక శాఖ, ప్రముఖ మొబిలిటీ ప్లాట్‌ఫాం రాపిడో సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. ఈ పరుగు ఫిబ్రవరి 22 న జరగనుంది. దీనికి సంబంధించిన రిజిస్ట్రేషన్లు ఇప్పటికే ప్రారంభం కాగా, పాల్గొనదలచిన వారు ఫిబ్రవరి 15 వరకు తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని నిర్వాహకులు వెల్లడించారు.

**సంస్కృతి-ఫిట్‌నెస్‌ల కలయిక**

నగర చరిత్ర, సంస్కృతి మరియు ఆధునిక జీవనశైలిని ఏకం చేసే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. నగరంలోని చారిత్రక కట్టడాలు, ముఖ్య ప్రాంతాల గుండా సాగే ఈ పరుగులో పౌరులు, ఫిట్‌నెస్ ప్రేమికులు, ప్రముఖ సంస్థల అధిపతులు, పర్యాటకులు పెద్ద ఎత్తున పాల్గొనే అవకాశం ఉంది. ఇది కేవలం ఒక పరుగు మాత్రమే కాకుండా, నగర వారసత్వంతో మమేకమయ్యే ఒక గొప్ప అనుభవమని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ మాట్లాడుతూ, హైదరాబాద్ వారసత్వం కేవలం స్మారక కట్టడాల్లోనే కాదు, ఇక్కడి వీధుల్లోనూ, ప్రజల్లోనూ ఉంది. ఈ పరుగు ద్వారా పౌరులకు నగరంతో ఉన్న సంబంధాన్ని బలపరుచుకోవడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించాలని ఆకాంక్షిస్తున్నాం అని తెలిపారు. టీజీటీడీసీ మేనేజింగ్ డైరెక్టర్ వల్లూరి క్రాంతి మాట్లాడుతూ రాపిడోతో కలిసి చేస్తున్న ఈ ప్రయత్నం నగరంలోని విభిన్న సమాజాల్లో ఆరోగ్యం, ఐక్యతను పెంపొందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాపిడో కోఫౌండర్ పవన్ గుంటుపల్లి మాట్లాడుతూ హైదరాబాద్ వారసత్వాన్ని జరుపుకోవడంలో తమ సంస్థ భాగస్వామి కావడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 5 వేల మందికి పైగా రన్నర్లు పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. ఆసక్తి గల అభ్యర్థులు https://share.google/S0BBgu0SsryLD9hcs ద్వారా నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

# విద్యార్థుల కుల గణనపై బీసీ కమిషన్ ఫోకస్

**సమాచారం అందించాలని అధికారులకు ఆదేశం**

**డేటా సేకరణలో జాప్యంపై అసహనం**



హైదరాబాద్, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో వివిధ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల సమాచారాన్ని కులాల వారిగా సేకరించే అంశంపైన తెలంగాణ బీసీ కమిషన్ సమావేశాన్ని నిర్వహించింది. బుధవారం కమిషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో బీసీ కమిషన్, సంబంధిత శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రధానంగా రాష్ట్రంలో విద్యార్థుల డేటా సేకరించడంలో తీవ్రమైన జాప్యం జరుగుతోదని, దీని ప్రాధాన్యతను గుర్తించి, సమాచారం సేకరించి, కమిషన్ కి అందించాలని చైర్మన్ నిరంజన్ సూచించారు. ఈ సమాచారం ఆధారంగా బీసీ విద్యార్థుల్లో ఏ కులానికి, ఏ వర్గానికి చెందినవారు విద్యకు దూరంగా ఉంటున్నారో గుర్తించి, వారిని ప్రోత్సహించే అవకాశం కలుగుతుందన్నారు. ఈ సమావేశానికి హాజరైన అధికారులందరు వెంటనే ఈ సమాచారాన్ని సేకరించి కార్యక్రమానికి శ్రీకారం చుడతారని, ఈ సంవత్సరం మార్చి లోపల వివరాలు అందిస్తామని చెప్పారన్నారు. స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్, సెక్రెటరీ శ్రీరామ్ వెంకటేష్ మాట్లాడుతూ ఈ సంవత్సరం నుండే అడ్మిషన్స్ లో రాబోయే విద్యా సంవత్సరం నుండి జరిగే ప్రవేశ పరిక్షలోను కుల సంబంధిత సమాచారాన్ని కూడా సేకరించబోతున్నట్లుగా తెలిపారు. ఈ సమావేశంలో బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి మరియు మెంబర్ సెక్రెటరి బాల మాయా దేవిలు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్‌పై కాంగ్రెస్ విమర్శలు




హైదరాబాద్, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌పై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు రెండు రాష్ట్రాల మధ్య పొలిటికల్ హీట్‌ను పుట్టిస్తున్నాయి. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ తరఫున పవన్ ప్రచారం చేయబోతున్నారని ప్రకటన వెలువడిన నేపథ్యంలో మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాజాగా, ఆ వ్యాఖ్యలకు తెలంగాణ జనసేన పార్టీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు తెలంగాణ పార్టీలు కాదు జాతీయ పార్టీలని అన్నారు. అలాగే జనసేన కేవలం ఆంధ్ర కోసం పెట్టిన పార్టీ కాదని. జాతీయ సమగ్రత కోసం తెలంగాణ గడ్డ మీద పెట్టిన పార్టీ అని తెలిపారు. ప్రాంతీయ విభేదాలు సృష్టించాలని చూస్తే ఊరుకోం అంటూ జనసేన తెలంగాణ పెట్టిన పోస్ట్ చేసింది.

# తెలంగాణ ఈసెట్ షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలల్లో లాటరల్ ఎంట్రీ నేరుగా సెకండియర్ ప్రవేశం కోసం నిర్వహించే టీజీ ఈసెట్ - 2026 షెడ్యూల్‌ను ఉన్నత విద్యామండలి బుధవారం విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డిప్లొమా, బీ.ఎస్సీ విద్యార్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. అయితే, ఈ ఏడాది కూడా ఈసెట్ పరీక్ష బాధ్యతను ఉస్మానియా యూనివర్సిటీకి అప్పగించారు. ఈ మేరకు విద్యార్థుల నుంచి ఫిబ్రవరి 9 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరించనున్నారు. దరఖాస్తుకు చివరి తేదీ ఏప్రిల్ 18గా నిర్ణయించారు. ఇక ప్రవేశ పరీక్షను మే 15న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నారు. అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులకు రూ.500 గా, ఇతర అభ్యర్థులకు రూ.900 గా ఫీజును నిర్ణయించారు. మొత్తం 200 మార్కులకు కంప్యూటర్ ఆధారిత పరీక్ష నిర్వహించనున్నారు. నిర్ణీత గడువు తర్వాత కూడా ఆలస్య రుసుముతో దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని విద్యామండలి కల్పించనుంది. అర్హత గల విద్యార్థులు మరింత సమాచారం కోసం అధికారిక వెబ్‌సైట్ ecet.tgche.ac.in ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

# ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయండి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



హనుమకొండ జిల్లా, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో చేపట్టిన ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని వెరిఫికేషన్ అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ పై వెరిఫికేషన్ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని ఇరవై పోలింగ్ కేంద్రాలలో 2002 ఓటర్ల జాబితాను 2025 ఓటర్ల జాబితాతో బీఎల్వోలు ఓటర్ల జాబితాను ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) మ్యాపింగ్ చేస్తున్న ప్రక్రియపై వెరిఫికేషన్ అధికారులుగా నియమితులైన జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. క్షేత్రస్థాయిలో మ్యాపింగ్ చేస్తున్న విధానం, ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా, వెరిఫికేషన్ అధికారులుగా పరిశీలించిన అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ బీఎల్వోలు ఆయా పోలింగ్ కేంద్రాల వారీగా క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ మ్యాపింగ్ వేగవంతంగా చేసేవిధంగా చర్యలు చేపట్టాలని వెరిఫికేషన్ అధికారులకు తెలియజేశారు. బీఎల్వోలుగా ఉన్నవారు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారా లేదా పరిశీలించాలని ఆర్డీవో రాథోడ్ రమేష్ ను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వారీగా 2002 ఓటర్ల జాబితాను 2025 జాబితాతో ఎస్ఐఆర్ మ్యాపింగ్ చేయడం లో బీఎల్వోలు కీలకంగా పనిచేసేవిధంగా వెరిఫికేషన్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. తక్కువగా ఉన్న 20 పోలింగ్ కేంద్రాలతో పాటు అదనంగా 80 పోలింగ్ కేంద్రాలలో ఈ ప్రక్రియ ను మరింత వేగవంతం చేసేందుకు జిల్లా అధికారులను కేటాయించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, వెరిఫికేషన్ అధికారులు డీఆర్డీవో మేన శ్రీను, డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్య, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఉద్యాన శాఖ అధికారి అనసూయ, ఇంచార్జి డీడబ్ల్యూవో విశ్వజ, మెప్మా కో ఆర్డినేటర్ రజితా రాణి, డీఎల్పీవో గంగా భవాని, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పాస్‌పోర్ట్ నిబంధనల్లో భారీ మార్పులు

**ఇకపై మరింత వేగంగా, సులభంగా జారీ**

**ఫిబ్రవరి 15 నుంచి కొత్త రూల్స్**




న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): భారత ప్రభుత్వం 2026 సంవత్సరానికి సంబంధించి కొత్త పాస్‌పోర్ట్ నిబంధనలను ప్రకటించింది. దరఖాస్తు ప్రక్రియను మరింత సరళంగా మార్చడం, భద్రతను బలోపేతం చేయడం, అలాగే దేశవ్యాప్తంగా సేవలను వేగవంతం చేయడం ఈ మార్పుల ప్రధాన లక్ష్యం. ఫిబ్రవరి 15 తర్వాత ఈ నిబంధనలు పూర్తిగా అమల్లోకి రానున్నాయి. దీంతో పాస్‌పోర్ట్ పొందడం లేదా పునరుద్ధరించుకోవడం మరింత సమర్థవంతంగా మారనుంది. చివరి నిమిషంలో దరఖాస్తు తిరస్కరణలు లేదా ఆలస్యాలు ఎదురుకాకుండా ఉండేందుకు, దరఖాస్తుదారులు ముందుగానే కొత్త నియమాలపై అవగాహన కలిగి ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

**సరళీకృత పత్రాలు, వేగవంతమైన ధ్రువీకరణ**

కొత్త ఫ్రేమ్‌వర్క్ ప్రకారం పాస్‌పోర్ట్ దరఖాస్తుకు అవసరమైన పత్రాల జాబితాను క్రమబద్ధీకరించారు. పేపర్‌వర్క్‌ను తగ్గించేందుకు ప్రక్రియను పూర్తిగా డిజిటల్ చేశారు. ఆధార్ వంటి ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు పత్రాలకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల, తక్కువ సర్టిఫికెట్లతోనే దరఖాస్తు పూర్తి చేసే అవకాశం కలుగుతుంది. దీంతో పాస్‌పోర్ట్ కార్యాలయాలకు తరచుగా వెళ్లాల్సిన అవసరం తగ్గనుంది.

అయితే అసంపూర్ణం లేదా తప్పుగా అప్‌లోడ్ చేసిన పత్రాలతో చేసే దరఖాస్తులు మాత్రం పూర్తిగా తిరస్కరించే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి ఆన్‌లైన్‌లో పత్రాలు అప్‌లోడ్ చేసే సమయంలో అత్యంత జాగ్రత్త అవసరం.

**పోలీస్ వెరిఫికేషన్‌లో కీలక మార్పులు**

పాస్‌పోర్ట్ జారీ ప్రక్రియలో ఎక్కువ సమయం తీసుకునే పోలీస్ ధ్రువీకరణను కూడా సవరించారు. ఇకపై ఇది ప్రధానంగా డిజిటల్ మార్గాల్లోనే జరగనుంది. సమన్వయ వ్యవస్థల ద్వారా అనేక సందర్భాల్లో వారాల పాటు పట్టే ధ్రువీకరణను కొన్ని రోజుల్లోనే పూర్తిచేయవచ్చు. కొన్ని సందర్భాల్లో పాస్‌పోర్ట్ ముందుగా జారీ చేసి, తరువాత వెరిఫికేషన్ చేసే విధానాన్ని కూడా అమలు చేయనున్నారు. దీంతో మొత్తం ప్రక్రియ మరింత వేగవంతం అవుతుంది.

**మరింత సులభమైన ఆన్‌లైన్ సేవలు**

ప్రభుత్వ పాస్‌పోర్ట్ పోర్టల్‌ను యూజర్ ఫ్రెండ్లీ ఫీచర్లతో అప్‌గ్రేడ్ చేశారు. దరఖాస్తుదారులు మధ్యవర్తులు లేకుండానే ఫారమ్‌లు పూరించడం, పత్రాలు అప్లోడ్ చేయడం, అపాయింట్‌మెంట్ స్లాట్‌లను బుక్ చేయడం చేయవచ్చు. రియల్ టైమ్ నోటిఫికేషన్లతో దరఖాస్తు స్థితిని సులభంగా ట్రాక్ చేసే అవకాశం కలుగుతుంది.

మైనర్లకు సంబంధించి తల్లిదండ్రుల సమ్మతి, డిజిటల్ జనన ధ్రువీకరణ పత్రాలు లేదా పాఠశాల ఐడీలను సులభంగా అంగీకరించేలా నిబంధనల్లో స్పష్టత తీసుకొచ్చారు. దీని వల్ల పిల్లల పాస్‌పోర్ట్ జారీకి పట్టే సమయం గణనీయంగా తగ్గనుంది.

**గ్రామీణ ప్రాంతాలకు మరింత చేరువగా సేవలు**

దేశవ్యాప్తంగా పాస్‌పోర్ట్ సేవా కేంద్రాల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. దీని ద్వారా చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కూడా పాస్‌పోర్ట్ సేవలు సులభంగా అందుబాటులోకి రానున్నాయి.

# సమ్మక్కసాగర్ బ్యాక్‌వాటర్ వివాదం

**సర్వే కోసం రూ. 9.88 కోట్లు అడిగిన ఛత్తీస్‌గఢ్ సర్కార్**




తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): గోదావరి నదిపై తెలంగాణ రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న సమ్మక్కసాగర్ ప్రాజెక్టుతో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఏర్పడే బ్యాక్‌వాటర్ ప్రభావాలపై సమగ్ర అధ్యయనం చేపట్టేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఈ మేరకు అధ్యయనానికి అవసరమైన ఖర్చుల నిమిత్తం రూ.9.88 కోట్లను విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి ఛత్తీస్‌గఢ్ జల వనరుల శాఖ లేఖ రాసింది. సమ్మక్కసాగర్ ప్రాజెక్టు పూర్తి రిజర్వాయర్ స్థాయి, బ్యాక్ వాటర్ ప్రవాహం కారణంగా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలోని కొన్ని ప్రాంతాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉందని ఆ ప్రభుత్వం స్పష్టం చేసింది. ముంపు ప్రభావం ఎంతవరకు ఉంటుందన్నది ఖచ్చితంగా అంచనా వేసేందుకు పూర్తి రిజర్వాయర్ స్థాయి, బ్యాక్‌వాటర్ స్థాయిలను గుర్తిస్తూ సరిహద్దుల నిర్ధారణతో కూడిన సర్వే అవసరమని తెలిపింది. ఈ మేరకు చేపట్టాల్సిన సమగ్ర సర్వే కోసం రూ.9.88 కోట్ల వ్యయ అంచనాను సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపినట్లు అధికారులు వెల్లడించారు. ఈ మొత్తాన్ని విడుదల చేసిన అనంతరం సర్వే చేపట్టి, అందుకు సంబంధించిన నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు, రాష్ట్ర అనుమతులపై నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.

కాగా ఇదే అంశంపై గతేడాది సెప్టెంబర్ 22న ఛత్తీస్‌గఢ్ జల వనరుల శాఖ కార్యదర్శి, తెలంగాణ నీటిపారుదల శాఖ ప్రధాన కార్యదర్శి మధ్య సమావేశం కూడా జరిగినట్లు అధికారులు వెల్లడించారు. ఆ సమావేశంలో కుదిరిన ఒప్పందం ప్రకారం సమ్మక్కసాగర్ ప్రాజెక్టు కారణంగా ఛత్తీస్‌గఢ్‌లో మునిగిపోయే భూములు, గ్రామాలు, ఇతర ఆస్తులకు సంబంధించిన అన్ని ఖర్చులను తెలంగాణ రాష్ట్రం భరించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.

# రేవంత్‌రెడ్డి ఒక బినామీ ముఖ్యమంత్రి

హైదరాబాద్, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): రేవంత్ రెడ్డి ఒక బినామీ చీఫ్ మినిస్టర్ అని, వేరే వాళ్ల కోసం ఆయన ఇక్కడ పనిచేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఆయన వెనక ఉండి నడిపించేవాళ్లు వేరే ఉన్నారని, ఆధారాలతో సహా వాటిని బయటపెడతానన్నారు. బుధవారం మధ్యాహ్నం తెలంగాణ భవన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. సుప్రీంకోర్టు నోటీసులతో కేఎల్ఎస్ఆర్ బాగోతం వెలుగులోకి వచ్చిందన్నారు.




### దివాళా తీసిన కంపెనీకి రూ.6 వేల కోట్ల ప్రాజెక్టులు

2018లోనే ఆ కంపెనీపై ఐటీ దాడులు జరగ్గా 2023లో ఆ కంపెనీ దివాళా తీసిందన్నారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి వాడుతున్న సొంత కారు కూడా కేఎల్ఎస్ఆర్ ఇన్ఫ్రా టెక్ కంపెనీ పేరుమీదే ఉందని కేటీఆర్ తెలిపారు. కంపెనీలో ఉద్యోగులకు జీతాలిచ్చే పరిస్థితి కూడా లేని సంస్థకు రేవంత్ రూ.6 వేల కోట్ల టెండర్లు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. కేఎల్ఎస్ఆర్ సాక్షాత్తూ రేవంత్ బినామీ కంపెనీ అని, రెండేళ్లుగా ఆయన దొడ్డిదారిన ఆ కంపెనీకి తన అక్రమ సంపాదనను మళ్లిస్తున్నారన్నారు. సీఎం సీట్లో కూర్చొని కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్, ఇంకా అనేక ప్రాజెక్టుల కాంట్రాక్ట్ లను ఆ కంపెనీకి ఇచ్చారని కేటీఆర్ ప్రధానంగా ఆరోపించారు. దివాళా తీసిన కంపెనీకి కాంట్రాక్టులు ఎలా ఇచ్చారని సుప్రీంకోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు ఇచ్చిందన్నారు. ఈ కంపెనీ అవకతవకలపై జడీ×/రాఖీ×రూ/జుణ ఏదైనా ఒక దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాలని జనవరి 23న సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిందని కేటీఆర్ తెలిపారు. దాని నుంచి డైవర్ట్ చేసేందుకే ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు, విచారణ పేరుతో డైవర్షన్ గేమ్ ఆడుతున్నారని ఆరోపించారు.

### డైవర్షన్ కోసమే సిట్

ఫోన్ ట్యాపింగ్ కేసులో వరుసగా సిట్ విచారణ చేస్తుంటే తమకు అనుమానం వచ్చి ఆరా తీస్తే ఈ విషయాలన్నీ తెలిశాయని కేటీఆర్ తెలిపారు. అమృత్ స్కీమ్, జల్ జీవన్ మిషన్, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఇలా మొత్తం రూ.6వేల కోట్ల కాంట్రాక్టులు వచ్చినట్లు కేఎల్ఎస్ఆర్ అధికారిక వెబ్ సైట్లో పేర్కొందన్నారు. మెదక్ ఆర్ అండ్ బీలో సుమారు రూ.116 కోట్లు, షాద్ నగర్ - పరిగి రోడ్డు రూ.130 కోట్లు, మోతే సూర్యాపేట కన్ స్ట్రక్షనల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ రూ.1910 కోట్లు, గణపవరం - కోదాడ రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ రూ.320 కోట్లు, కొడంగల్ వెటర్నరీ సైన్స్ న్యూ కాలేజ్ రూ.145 కోట్లు, హెచ్ఎండబ్ల్యూఎస్ మిషన్ భగీరథలో రూ.168 కోట్లు కాంట్రాక్టులు ఇచ్చారన్నారు. ఇలా రకరకాల దివాళా తీసిన కేఎల్ఎస్ఆర్ కంపెనీకి రూ.6 వేల కోట్ల ప్రాజెక్టులు ఇవ్వడం వెనుక కారణమేంటని ప్రశ్నించారు.

### కేంద్రం వెంటనే చర్యలు తీసుకోవాలి

సుప్రీంకోర్టు ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులిచ్చి పదిరోజులైందని, ఇప్పటికైనా కేంద్రం వేగంగా స్పందించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇది గుర్తు చేయాలనే ప్రెస్ మీట్ పెట్టామని కేటీఆర్ తెలిపారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పీసీసీ ప్రెసిడెంట్ గా ఉన్నప్పుడు, రేవంత్ రెడ్డి పీసీసీ ప్రెసిడెంట్ గా ఉన్నప్పుడు ఇలాంటి ఆరోపణలు తమపై చాలానే చేశారన్నారు. ఆధారాలు లేకుండా నోటికి ఎంత వస్తే అంత మాట్లాడారు. కానీ ఇవాళ మేము ఆధారాలతో సహా మాట్లాడుతున్నాం. ఆధారాలతో సహా పూర్తిస్థాయి బాధ్యత గల ప్రతిపక్షంగా మాట్లాడుతున్నామని పేర్కొన్నారు. ఈ కుంభకోణం మీద, కె.ఎల్.ఎస్.ఆర్ కుంభకోణం మీద వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించాలని, సిబిఐ, ఈడీ, ఎస్.ఎఫ్.ఐ.ఓ మూడింటినీ రంగంలోకి దింపి దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు.

# కేసీఆర్ జాతిపిత ఎలా అవుతారు..?

మొదటి పేజీ తరువాయి



నల్గొండ జిల్లా మిర్యాలగూడ పర్యటనలో భాగంగా గూడూరులో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు శంకుస్థాపన చేసి, ఇతర అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో ఎక్కడా వివక్ష చూపడం లేదన్నారు. ఏప్రిల్‌లో కొత్త బడ్జెట్‌లో లక్షలాది ఇళ్లను పేదలకు ఇస్తామని చెప్పారు. పేదల ఆత్మగౌరవం పెంచే బాధ్యతను తానే తీసుకుంటానని రేవంత్ రెడ్డి అన్నారు.

### బీఆర్ఎస్‌కు ఓటు అడిగే హక్కు ఉందా

గత ప్రభుత్వం నల్గొండ జిల్లాపై కోపంతో ఎస్‌-ఎల్‌బీసీ పనులను పూర్తిగా పక్కన పెట్టిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. నల్గొండ ప్రజలు విషపు నీరు తాగడానికి కారణం బీఆర్ఎస్ పార్టీనే అని ధ్వజమెత్తారు. రెండేళ్లలో పూర్తి చేసే లక్ష్యంతో ఎస్ఎల్‌బీసీ పనులు చేపట్టామని అదే సమయంలో దురదృష్టవశాత్తూ 8 మంది చనిపోయారని పేర్కొన్నారు. ఎస్ఎల్‌బీసీ పనులు ఆగితే మామ అల్లుళ్లు దావత్‌లు చేసుకున్నారని ఆరోపించారు. నల్గొండపై విషం చిమ్ముతున్న బీఆర్ఎస్‌కు అసలు ఓటు అడిగే హక్కు ఉందా అని ప్రశ్నించారు.

### ఎర్రవెల్లి, జన్వాడ ఫామ్‌హౌస్‌లు ప్రజలకు ఇస్తారా

ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే జాతిపితకు నోటీసులు ఇస్తారా? అని ప్రశ్నిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు, కృష్ణారావు వంటి నేతలకు ఆయన జాతిపిత కావచ్చు కానీ ప్రజలకు ఆయనతో ఏం పని అని మండిపడ్డారు. నేరాలు, ఘోరాలు చేస్తే పోలీసులు ముసుగు వేసి పట్టుకుని వస్తారని హరీశ్ రావు, కేటీఆర్‌లను కూడా ముసుగు వేసి పట్టుకుని రావాల్సిందని అన్నారు. కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే తెలంగాణ జాతికి ఇచ్చినట్లుగా చెబుతున్నారని, అలా అయితే ఎర్రవెల్లి, జన్వాడ ఫామ్‌హౌస్‌లు ప్రజలకు ఇస్తారా అని ప్రశ్నించారు. వేల కోట్లు కొల్లగొట్టిన సొమ్ములో నిరుద్యోగులకు ఏమైనా ఇస్తారా అని నిలదీశారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, మంత్రులు అన్నీ అనుభవించారని కానీ తెలంగాణ సమాజానికి ఏమైనా ఇచ్చారా? అని ధ్వజమెత్తారు. తెలంగాణ కోసం సర్వం త్యాగం చేసిన ప్రొఫెసర్ జయశంకర్ జాతిపిత అవుతారు కానీ కేసీఆర్ ఎలా అవుతారని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ తెలంగాణ తల్లి అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# ఫోన్ ట్యాపింగ్ దర్యాప్తులో క్లైమాక్స్

మొదటి పేజీ తరువాయి



చేసింది. ఈ నేపథ్యంలో దర్యాప్తును నెల రోజుల్లో పూర్తి చేయాలని ఉన్నతాధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలు జారీ అయినట్లుగా సమాచారం. దర్యాప్తు పురోగతిని సమీక్షించేందుకు సిట్ చీఫ్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ సిట్ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు సేకరించిన ఎలక్ట్రానిక్ ఆధారాలు, కాల్ డేటా రికార్డులు, సర్వర్ లాగ్‌లు, సీజ్ చేసిన పరికరాల ఫోరెన్సిక్ నివేదికలు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించినట్లు తెలిసింది. ఇంకా పెండింగ్‌లో ఉన్న సాక్ష్యాల సేకరణ, కీలక వ్యక్తుల స్టేట్‌మెంట్‌ల రికార్డింగ్‌ను వేగవంతం చేయాలని సూచనలు ఇచ్చారు. కేసులో ప్రధాన నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న కొందరు అధికారుల పాత్రపై స్పష్టతకు రావడమే కాకుండా, ఆ ఆదేశాలు ఎక్కడి నుంచి వచ్చాయనే అంశంపై కూడా సిట్ దృష్టి సారించింది. చార్జ్‌షీట్ దాఖలు, డిపార్ట్‌మెంటల్ చర్యలు, సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసుల కొనసాగింపు వంటి అంశాలపై కూడా ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు సమాచారం. దర్యాప్తు గడువును కట్టుదిట్టంగా పాటించాలని, ఎటువంటి లోపాలు లేకుండా తుది నివేదిక సిద్ధం చేయాలని సిట్ చీఫ్ సూచించారు. ఈ పరిణామాల నేపథ్యంలో రాజకీయ వర్గాల్లోనూ ఉత్కంఠ నెలకొంది. కేసు తుది దశకు చేరుతుండటంతో రాబోయే రోజుల్లో మరిన్ని కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశముందని భావిస్తున్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా మూడు అంశాలపై సీపీ చర్చించినట్లు తెలుస్తోంది. కేసులో ఎరేజ్ చేసిన డేటా, ధ్వంసం చేసిన హార్డ్ డిస్క్‌ల నుండి ఎంతవరకు సమాచారాన్ని సేకరించగలిగారు? ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదికలు ఏం చెబుతున్నాయి? ఇప్పటికే అరెస్టయిన పోలీస్ అధికారులు ఇచ్చిన సమాచారాన్ని ఇతర సాక్ష్యాలతో సరిపోల్చనున్నారు. ఈ వ్యవహారంలో తెర వెనుక ఉన్న రాజకీయ నాయకులు లేదా మరికొందరు ఉన్నతాధికారుల పాత్రపై ఉన్న అనుమానాలు కూడా ఉన్నాయి. కేసును నీరుగారిపోకుండా చూడటానికి సిట్ అధికారులు టెక్నికల్ ఎవిడెన్స్‌పై ఎక్కువగా ఆధారపడుతున్నారు. కాల్ డేటా రికార్డులు, ఐపీ లాగ్స్‌ను విశ్లేషించడం ద్వారా ఎవరెవరు, ఎక్కడ ఉండి ఈ పనులకు పాల్పడ్డారనేది శాస్త్రీయ పద్ధతిలో నిరూపించాలని చూస్తున్నారు.

# ప్రజల ముంగిట్లోకి హైడ్రా

మొదటి పేజీ తరువాయి



కార్యక్రమాన్ని ప్రారంభించాలని హైడ్రా నిర్ణయించింది. ఈ శనివారం నుంచే ప్రారంభించాలని హైడ్రా బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. సెలవు రోజులు మినహా ప్రతి శనివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు పేర్కొంది. ఔటర్ రింగురోడ్డు పరిధిలో ఉన్న నగర ప్రజలు 040-29565750, 040-29565759 ఈ రెండు ఫోను నంబర్లకు ఫోను చేసి ఫిర్యాదులు చేయవచ్చునని తెలిపింది. చెరువులు, పార్కులు, రహదారులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాల ఆక్రమణలు, చెరువుల్లో మట్టి పోయడం వంటి అంశాలపై ఫిర్యాదు చేయవచ్చునని హైడ్రా కమిషనర్ ఏవీ.రంగనాథ్ తెలిపారు. గతంలో ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులు ఏవైనా పరిష్కారం కాకపోతే వాటి గురించి కూడా ఈ ఫోన్ ఇన్ కార్యక్రమంలో తెలుసుకోవచ్చన్నారు.

### ఫైర్ సేఫ్టీ అందరి బాధ్యత: హైడ్రా కమిషనర్ రంగనాథ్

వస్తున్నది వేసవి కాలం నిప్పు రగిలితే మంటలు వ్యాపించి భారీ మొత్తంలో ప్రాణ, ఆస్తి నష్టం సంభవిస్తుంది. ఇలాంటి తరుణంలో ప్రతి ఒక్కరూ ఎవరికి వారు జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది. ఇప్పటికే హైడ్రా తనిఖీలు చేసి కొన్ని షాపులను సీజ్ చేయడమైంది. నెల రోజులు వ్యవధి కావాలని షాపుల యజమానులు, వ్యాపార సంఘాలకు చెందిన ప్రతినిధులు విజ్ఞప్తి చేయగా హైడ్రా కమిషనర్ ఏవీ.రంగనాథ్ ఫిబ్రవరి నెలవరకూ సమయం ఇచ్చారు. ఇదే సమయంలో అగ్ని ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలను హైడ్రా చేపట్టింది. నగర వ్యాప్తంగా మాక్ డ్రిల్స్, అవగాహన కార్యక్రమాలను సంబంధిత శాఖలతో కలిసి హైడ్రా పెద్దయెత్తున నిర్వహిస్తోంది. ఎవరికి వారు ఆలోచించి అగ్ని ప్రమాదాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు అనుసరించాల్సిన ప్రాథమిక అంశాలను ఈ కిందన పొందుపరుస్తున్నాం. వీటిని తూచా తప్పకుండా పాటించాలని హైడ్రా కమిషనర్ ఏవీ.రంగనాథ్ నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 'మీ ఇంటికి చేరువలో అగ్ని ప్రమాదానికి ఆస్కారం ఉండే పరిస్థితులున్నా ఫైర్ నిబంధనలు ఉల్లంఘించినట్టు ఎవరైనా గమనిస్తే హైడ్రా కంట్రోల్ రూమ్ 9000113667 నంబరుకు పూర్తి సమాచారంతో పాటు వీడియోలు, ఫొటోలు, కరెంట్ లొకేషన్‌ను చెబుతూ సమాచారం ఇవ్వండి. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే ఫైర్ ఇంజిన్ కోసం 101 కి ఫోను చేయాలి' అని రంగనాథ్ సూచించారు.

## ఎమ్మెల్యే సంజయ్‌కు స్పీకర్ క్లీన్‌చిట్



మొదటి పేజీ తరువాయి

గొడ్డలిపెట్టు అని జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. బీఆర్ఎస్ నుంచి గెలిచిన జగిత్యాల ఎమ్మెల్యే గాంధీ భవన్‌కు వెళ్లి కాంగ్రెస్ పార్టీ మీటింగ్‌లో పాల్గొన్నారంటేనే పార్టీ ఫిరాయించినట్టు కదా! ఇంతకు మించిన ఆధారాలు ఇంకేముంటాయి స్పీకర్ గారు? అంటూ ఆమె ప్రశ్నించారు. ఎమ్మెల్యే సంజయ్‌పై దాఖలైన అనర్హత పిటిషన్‌ను స్పీకర్ బుధవారం కొట్టేశారు. సంజయ్‌పై అనర్హత వేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పిటిషన్ దాఖలు చేయగా ఆ పిటిషన్‌ను కొట్టేస్తూ స్పీకర్ తీర్పునిచ్చారు. పార్టీ మారారనడానికి సరైన ఆధారాలు లేవని పేర్కొన్నారు. స్పీకర్ తీసుకున్న ఈ నిర్ణయంపై ఎక్స్ వేదికగా కవిత స్పందించారు.

### ఆ విషయం మీ దృష్టికి రాలేదా?

మున్సిపల్ ఎన్నికల్లో జగిత్యాలలో మీరు క్లీన్ చిట్ ఇచ్చిన ఎమ్మెల్యేనే కాంగ్రెస్ పార్టీ బీ-ఫామ్ లు ఇవ్వడం ఎంత వివాదాస్పదం అయ్యిందో లోకమంతా చూసిందని అయినా ఆ విషయం మీ దృష్టికి రాలేదా? అని కవిత స్పీకర్ ను ప్రశ్నించారు. జగిత్యాల ఎమ్మెల్యే పార్టీ మారారు అనడానికి ఆధారాలు లేవంటూ పిటిషన్ కొట్టివేసిన స్పీకర్. మీరు రాజ్యాంగ బద్ధమైన స్పీకర్ చైర్లో ఉండి కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా వ్యవహరిస్తున్నారు అనుకోవాలా? అదే నిజమైతే మీరు భారత రాజ్యాంగాన్ని, చట్ట సభల ఔన్నత్యాన్ని ఎలా కాపాడగలుగుతారు? అని నిలదీశారు.

### నేను బీఆర్ఎస్ పార్టీకి నెలకు రూ.5 వేలు కడుతున్నా:

స్పీకర్ నిర్ణయంపై ఎమ్మెల్యే సంజయ్ స్పందించారు. నేను బీఆర్ఎస్ పార్టీ గుర్తు మీద గెలిచానని ఇప్పుడు కూడా నేను బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే అన్నారు. జగిత్యాల అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డిని కలిసి శాలువ కప్పుకున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు నేను ఎక్కడా చెప్పలేదు రేవంత్ రెడ్డి ఎక్కడా చెప్పలేదన్నారు. అలాగే తాను బీఆర్ఎస్ పార్టీకి నెలకు రూ.5 వేలు కడుతున్నానని బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నట్లు అఫిడవిట్ ఇచ్చానని స్పష్టం చేశారు.

## విద్యుత్ వినియోగదారులకు శుభవార్త

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 04 (తీన్మార్ న్యూస్): దేశ వ్యాప్తంగా విద్యుత్ వినయోగదారులకు కేంద్ర విద్యుత్ శాఖ తీపికబురు చెప్పింది. విద్యుత్ కనెక్షన్ కొరకు ఇకపై కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా తాజాగా విద్యుత్ సవరణ నిబంధనలు - 2024 ప్రకారం విద్యుత్ కనెక్షన్ల జారీ ప్రక్రియలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. కనెక్షన్లలో పారదర్శకతను పెంచుతూ ఎక్కడా ఆలస్యం కాకుండా రూపొందించిన కొత్త నిబంధనలు నేటి నుంచి అమల్లోకి రాబోతున్నాయి. ఇక నుంచి మెట్రో నగరాల్లో వినయోగదారుడు దరఖాస్తు చేసుకున్న 3 రోజుల్లోనే కనెక్షన్ ఇవ్వాలనే కండీషన్ పెట్టారు. అదేవిధంగా మున్సిపాలిటీల్లో గరిష్టంగా 7 రోజులు, గ్రామీణ ప్రాతాల్లో దరఖాస్తు చేసిన తర్వాత గరిష్టంగా 15 రోజుల్లో కొత్త కనెక్షన్ ఇవ్వాల్సిందే. కొండ ప్రాంతాలు లేదా భౌగోళిక ఇబ్బందులు ఉన్న చోట మాత్రం 30 రోజుల గడువు పెట్టారు. స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు వంటివి ఏర్పాటు చేయాల్సి వస్తే కేంద్ర విద్యుత్ శాఖ నిబంధనల మేరకు గరిష్టంగా 90 రోజుల్లోగా ప్రక్రియ పూర్తి చేయాలి.

### తెలంగాణ సర్కార్ మార్గదర్శకాలు జారీ

విద్యుత్ కొత్త కనెక్షన్ల జారీలో మార్పులు చోటుచేసుకున్న తరుణంలో తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి ఇందుకోసం కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. స్తంభాలు, లైన్స్ కోసం వినియోగదారుల నుంచి దూరాన్ని బట్టి ఒక్కో రీతిలో డబ్బు వసూలు చేసేవారు. కానీ, ఇక నుంచి ఫిక్స్‌డ్ ఛార్జీలు వసూలు చేయబోతున్నారు. 1 kw వాట్ కనెక్షన్‌కి రూ.500 కడితే సరిపోతుంది. 1 kw నుంచి 5 kw వరకు రూ.3,500 వరకు ఛార్జ్ చేస్తారు.

### పూర్తిగా ఆన్‌లైన్ దరఖాస్తు విధానం

కొత్త కనెక్షన్ కావాలనుకునే వారు ఇకపై భౌతిక పత్రాలతో అధికారుల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదు. సంబంధిత డిస్కం ల అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆధార్ కార్డ్, ఆస్తి పత్రాలు వంటి అవసరమైన సర్టిఫికెట్లను స్కాన్ చేసి అప్‌లోడ్ చేస్తే సరిపోతుంది. అదేవిధంగా వినియోగదారుడి దరఖాస్తు ఏ దశలో ఉందో ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో ట్రాక్ చేయవచ్చు. అధికారుల నిర్లక్ష్యం వల్ల జాప్యం జరిగితే ఆటోమేటిక్‌గా ఉన్నతాధికారులకు సమాచారం ఎస్కలేట్ అవుతుంది.

### అపార్ట్‌మెంట్లకు కాస్త వెసులుబాటు

హై రైజ్, అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీల్లో నివసించే వారు తమకు నచ్చిన విధంగా వ్యక్తిగత కనెక్షన్లు పూర్తి సొసైటీకి కలిపి సింగిల్-పాయింట్ కనెక్షన్‌ను ఎంచుకోవచ్చు. దీనిపై సొసైటీ సభ్యులు ఓటింగ్ ద్వారా నిర్ణయం తీసుకునేలా అవకాశం కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇచ్చే ప్రతి కొత్త కనెక్షన్‌కు స్మార్ట్ మీటర్లను తప్పనిసరి చేశారు. దీంతో రీడింగ్ తీసుకోవడంలో అక్రమాలకు తావుండదు. 10 kw వరకు రూఫ్-టాప్ సోలార్ ప్యానెల్స్ పెట్టుకునే వారికి టెక్నికల్ ఫీజిబిలిటీ స్టడీ ఇక నుంచి అవసరం లేకుండా చేశారు. ఈ నిబంధనతో సోలార్ విద్యుత్ వాడేవారికి ప్రోత్సాహకరంగా ఉండనుంది. విద్యుత్ శాఖ ప్రవేశపెట్టిన తాజాగా సంస్కరణల ద్వారా డిస్కంల పనితీరులో పారదర్శకత పెరుగుతుందని, వినియోగదారులకు మెరుగైన సేవలు అందుతాయని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది.



# అండర్-19 వన్డే ప్రపంచకప్ ఫైనల్‌కు భారత్

### అఫ్గానిస్థాన్‌పై 7 వికెట్ల తేడాతో ఘనవిజయం

అండర్-19 వన్డే ప్రపంచ కప్‌లో భారత్ వరుస విజయాలతో అదరగొడుతోంది. బుధవారం జరిగిన సెమీఫైనల్ పోరులో అఫ్గానిస్థాన్‌పై 7 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఉత్కంఠభరితమైన ఈ మ్యాచ్‌లో అఫ్గాన్ నిర్దేశించిన 311 పరుగుల భారీ లక్ష్యాన్ని భారత్ కేవలం 41.1 ఓవర్లలోనే ఛేదించింది.భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్లు కళ్లు చెదిరే ఆరంభాన్ని ఇచ్చారు. ఓపెనర్ ఆరోన్ జార్జ్ (115; 104 బంతుల్లో) సెంచరీతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. కాగా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ (68; 33 బంతుల్లో) అఫ్గాన్ బౌలర్లపై విరుచుకుపడి ఇన్నింగ్స్‌ను పరుగులు పెట్టించాడు. కెప్టెన్ ఆయుష్ మాత్రే (62) బాధ్యతాయుతంగా ఆడి అర్ధసెంచరీ పూర్తి చేశాడు. చివర్లో విహాన్ మల్హోత్రా (38 నాటౌట్) విన్నింగ్ షాట్ కొట్టి మ్యాచ్?ను పూర్తి చేశాడు.అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న అఫ్గానిస్థాన్ నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 310 పరుగులతో భారీ స్కోర్? చేసింది. ఫైజల్ షినోజాదా (110), ఉజైరుల్లా (101 నాటౌట్) అద్భుత శతకాలతో భారత బౌలర్లను ఆడుకున్నారు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 148 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి జట్టుకు భారీ స్కోరు అందించారు. ఉస్మాన్ సాదత్ (39), ఖలీద్ అహ్మద్జాయ్ (31) కూడా బాగానే ఆడారు. అఫ్గాన్ చివరి 10 ఓవర్లలో ఏకంగా 111 పరుగులు చేయడం గమనార్హం. భారత బౌలర్లలో కనిష్క్ చౌహాన్, దీపేశ్ దేవేంద్రన్ చెరో రెండు వికెట్లు తీశారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న అఫ్గానిస్థాన్‌కు ఓపెనర్లు ఉస్మాన్ సదత్(39), ఖలిద్ అహ్మద్‌జాయ్(31) శుభారంభాన్ని అందించారు. తొలి వికెట్‌కు 53 పరుగుల భాగస్వామ్యాన్ని అందించారు. ఈ జోడిని దీపేష్ దేవండ్రన్ విడదీసాడు. ఖలిద్‌ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. మరో ఓపెనర్ ఉస్మాన్‌తో కలిసి ఫైసల్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. హాఫ్ సెంచరీకి చేరువైన ఉస్మాన్‌ను కాన్షిక్ చౌహాన్ ఔట్ చేశాడు. దాంతో క్రీజులోకి ఉజైరుల్లా నియాజై రాగా.. ఇద్దరూ కలిసి భారత బౌలర్లను చెడుగుడు ఆడారు.ఈ క్రమంలో 55 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించిన ఫైసల్.. అనంతరం మరింత దూకుడుగా ఆడి మరో 31 బంతుల వ్యవధిలోనే సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరోవైపు కాస్త నిదానంగా ఆడిన ఉజైరుల్లా నియాజై 63 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. 148 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో పాతుకుపోయిన ఈ జోడీని దీపేష్ విడదీసాడు. అద్భుతమైన బంతితో సెంచరీ హీరో ఫైసల్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. అజిజుల్లా మియకిల్‌తో కలిసి నియాజై చెలరేగాడు. భారీ సిక్సర్లతో భారత బౌలర్లపై విరుచుకుపడి 85 బంతుల్లో శతకం సాధించాడు. హాఫ్ సెంచరీ నుంచి శతకం పూర్తి చేసుకోవడానికి అతనికి 22 బంతులే పట్టింది. ఈ విధ్వంసంతోనే అఫ్గాన్ 310 పరుగుల భారీ స్కోర్ చేసింది. దీపేష్, కాన్షిక్ చౌహాన్ మినహా భారత బౌలర్లంతా విఫలమయ్యారు. పరుగులను కట్టడి చేయకపోగా.. వికెట్లు కూడా తీయలేకపోయారు. భారత్ ఫైనల్ చేరాలంటే 310 పరుగుల ఈ లక్ష్యాన్ని ఛేదించాలి. బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్న ఈ వికెట్‌పై భారత టాపార్డర్ చెలరేగితే ఇది సాధ్యమవుతుంది.






అండర్-19 ప్రపంచకప్ చరిత్రలో 311 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడం ఇదే అత్యధికం. ఇప్పటివరకు జరిగిన 16 మెగా టోర్నీల్లో భారత్ ఫైనల్‌కు చేరడం ఇది 10వ సారి కావడం విశేషం. ఇప్పటికే ఐదు సార్లు ఛాంపియన్‌గా నిలిచిన భారత్, ఇప్పుడు ఆరో ట్రోఫీపై కన్నేసింది. ఫిబ్రవరి 6న జరగనున్న ఈ ప్రపంచ కప్? తుది పోరులో భారత్, ఇంగ్లాండ్ జట్లు తలపడనున్నాయి.

# వయసు కేవలం సంఖ్య మాత్రమే

### ఫామ్, ఫిట్‌నెస్‌ను పరిగణలోకి తీసుకోవాలి

తదుపరి ఐసీసీ వన్డే ప్రపంచకప్ 2027లో టీమిండియా మాజీ కెప్టెన్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆడుతారా? అనే ప్రశ్నకు దిగ్గజ సారథి మహేంద్ర సింగ్ ధోనీ ఆసక్తికర సమాధానం చెప్పాడు. ఫిట్‌నెస్, ఫామ్ ఉంటే వయసుతో సంబంధం లేకుండా అంతర్జాతీయ క్రికెట్‌లో కొనసాగవచ్చని అభిప్రాయపడ్డాడు.వయసు కేవలం సంఖ్య మాత్రమేనని, 35 ఏళ్ల వ్యక్తి 22 ఏళ్ల కుర్రాడి కంటే ఫిట్‌గా ఉంటే అతనే జట్టుకు అర్హుడని అభిప్రాయపడ్డాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు కూడా ఫిట్‌గా ఉండి, ఫామ్‌లో ఉంటే వన్డే ప్రపంచకప్ 2027 ఆడుతారని బదులిచ్చాడు. వయసును కాకుండా ఫామ్, ఫిట్‌నెస్‌ను పరిగణలోకి తీసుకోవాలని టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు పరోక్షంగా చురకలంటించాడు. ‘రోహిత్, కోహ్లీ వన్డే ప్రపంచకప్ 2027లో ఎందుకు ఆడకూడదు? నా దృష్టిలో వయసు కొలమానం కాదు. ప్రదర్శన, ఫిట్‌నెస్ మాత్రమే జట్టులో కొనసాగాలా? వద్దా? అనేదానికి ప్రమాణాలు. అందుకే ఎవరికీ ఎమి చెప్పాల్సిన అవసరం లేదని నేను భావిస్తాను. కానీ ఒక విషయం మాత్రం స్పష్టంగా ఉండాలి. జట్టులో అందరినీ ఒకేలా చూడాలి. నేను అరంగేట్రం చేసినప్పుడు నాకు 24 ఏళ్లు. ఆ సమయంలో ఎవరూ వచ్చి నాకు ఏం చెప్పలేదు. కాబట్టి ఇప్పుడు నేను భారత్ తరఫున ఏడాది ఆడినా... మరో పదేళ్లు, 20 ఏళ్లు ఆడినా.. నా వయసు గుర్తు చేయాల్సిన అవసరం లేదు.వయసు ఏమాత్రం కొలమానం కాదు. ఫిట్‌నెస్ అత్యంత ముఖ్యం. 22 ఏళ్ల కుర్రాడు కూడా ఫిట్‌గా లేకపోతే జట్టుకు అనవసరం. విరాట్ కోహ్లీ లేదా భవిష్యత్తులో వచ్చే ఇతర ఆటగాళ్ల గురించి మాట్లాడితే.. ఒకరికి 30 ఏళ్లు దాటాయి కాబట్టి వారు తదుపరి ప్రపంచకప్ ఆడగలరా? లేదా? అనే నిర్ణయించాల్సింది మనం కాదు. అది వారి వ్యక్తిగత నిర్ణయం. వారు ఫిట్‌గా ఉండి నిలకడగా రాణిస్తూ.. దేశంలో కోసం ఆడాలనే పట్టుదలతో ఉంటే.. వారిని ఎందుకు పక్కనపెట్టాలి. అనుభవం కలిగిన ఆటగాళ్లు ఎలా వస్తారు? సచిన్ టెండూల్కర్ మినహా ఎవరూ 20 ఏళ్ల వయసులోనే అనుభవం సంపాదించలేదు. సచిన్‌లా 16-17 ఏళ్లకే అంతర్జాతీయ క్రికెట్ ఆడినవారు చాలా తక్కువ. అంతర్జాతీయ క్రికెట్ చాలా భిన్నమైనది. ప్రస్తుతం అనుభవం కలిగిన ఆటగాళ్లు కావాలంటే 30-33 ఏళ్ల వయసున్న వారు కావాలి. కానీ మనం 20, 25 మ్యాచ్‌లు ఆడిన వారిని అనుభవం కలిగిన ఆటగాళ్లుగా చూస్తున్నాం. ఒత్తిడిలో ఆడితేనే నిజమైన అనుభవం వస్తుంది. కేవలం మ్యాచ్‌ల సంఖ్యతో కాదు.ముఖ్యంగా లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసేవారు, డెత్ ఓవర్లలో బౌలింగ్ చేసేవారికి అనుభవం చాలా ముఖ్యం. ఉత్కంఠగా సాగే మ్యాచ్‌లు ముగింపుకు వచ్చినప్పుడు వారి అనుభవం కీలక పాత్ర పోషిస్తుంది. ఒక బౌలర్‌గా నేను 10-20 సార్లు తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కోవాలంటే, కనీసం నేను 80-85 మ్యాచ్‌లు ఆడాలి. అప్పుడే నా భావోద్వేగాలను ఎలా నియంత్రించుకోవాలో, ఒత్తిడిని ఎలా తట్టుకోవాలో అర్థమవుతుంది.అనుభవం, యువ ఆటగాళ్ల కలయికతో జట్టు ఉండటం చాలా ముఖ్యం. అయితే ఫిట్‌నెస్‌ను పణంగా పెట్టి జట్టును ఎంపిక చేయకూడదు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడాలంటే ఫిట్‌గా ఉండాలి. 35 ఏళ్లు వచ్చినా ఫిట్‌గా ఉంటే వయసుతో సంబంధం లేదు. 24 ఏళ్ల వారికైనా, 35 ఏళ్ల వారికైనా ఫిట్‌నెస్, ఫామ్ ముఖ్యం. కాబట్టి ఎవర్నీ ప్రశ్నించే అవకాశమే లేదు. అందర్నీ సమానంగా చూడండి. ఫామ్‌లో ఉండి మెరుగైన ప్రదర్శన చేస్తే జట్టులో ఉంటారు. లేకపోతే అవకాశం కోల్పోతారు. చాలా సార్లు తదుపరి ప్రపంచకప్‌కు 3-4 ఏళ్ల సమయం ఉంది కదా? అని అంటుంటారు. ఒకవేళ ఆ ఆటగాడు ఫిట్‌గా లేకపోతే.. ఎప్పుడైనా అతన్ని పక్కనపెట్టవచ్చు. మెరుగైన ప్రదర్శన చేయకపోయినా తొలగిస్తారు. కాబట్టి ఏ వ్యక్తి సెలెక్షన్ గురించి ప్రశ్నలు తలెత్తకూడదు. ఒకే ఒక్క సూత్రం.. బాగా ఆడుతున్నారు, ఫిట్‌గా ఉన్నారంటే ఆడుతూనే ఉండండి.’అని ధోనీ పేర్కొన్నాడు.



# వార్మప్ మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ ఊచకోత

టీమిండియా విధ్వంసకర బ్యాటర్ ఇషాన్ కిషన్ దుమ్మురేపాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 నేపథ్యంలో సౌతాఫ్రికాతో ముంబై వేదికగా జరుగుతున్న వార్మప్ మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 20 బంతుల్లోనే 53 రన్స్ చేశాడు.న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌లో అద్వితీయమైన ప్రదర్శన కనబర్చిన ఇషాన్ కిషన్ అదే జోరును కొనసాగించాడు. ఓపెనర్‌గా ప్రమోషన్ అందుకొని వామప్ మ్యాచ్‌లో సత్తా చాటాడు. సహచర ఓపెనర్ అభిషేక్ శర్మతో కలిసి ఒకే ఓవర్లో 29 పరుగులు చేశాడు.అన్రిచ్ నోకియా వేసిన ఐదో ఓవర్ తొలి బంతికి అభిషేక్ సిక్స్ కొట్టి రెండో బంతికి సింగిల్ తీసుకున్నాడు. ఆ తర్వాత ఇషాన్ కిషన్ వరుసగా 6, 6, 4, 6 బాదాడు. 7 సిక్సులు, 2 ఫోర్లతో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకొని రిటైర్డ్ ఔట్‌గా పెవిలియన్ చేరాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లో ఇషాన్ కిషన్ టీమిండియా ఓపెనర్‌గా బరిలోకి దిగుతాడని ఈ మ్యాచ్ ద్వారా టీమ్ మేనేజ్‌మెంట్ హింట్ ఇచ్చింది.



# ప్రపంచ వరల్డ్ కప్ 2027లో ఆడటం ఖాయం!

### పద్మశ్రీ అవార్డుపై రోహిత్ శర్మ భావోద్వేగం

ప్రపంచ క్రికెట్‌లో హిట్‌మ్యాన్‌గా పేరుగాంచిన భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ పద్మశ్రీ అందుకున్నప్పుడు భావోద్వేగానికి గురయ్యాడు . ఆయన చేసిన ప్రకటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తన దేశం కోసం ట్రోఫీలు గెలవడానికి తాను ప్రయత్నిస్తూనే ఉంటానని రోహిత్ శర్మ చెబుతున్నాడు. రోహిత్ టెస్ట్, టీ20 ఫార్మాట్ నుంచి రిటైర్ అయ్యాడు, కానీ వన్డేలు ఆడుతూనే ఉన్నాడు. 2027 వన్డే ప్రపంచ కప్ వచ్చే ఏడాది జరగనుంది. అందులో ఆడతానని చెప్పకనే చెప్పాడు. ప్రపంచకప్ గెలవడం రోహిత్ కల. పద్మశ్రీ అవార్డును పొందడం ఒక ప్రత్యేక క్షణంగా అభివర్ణించిన రోహిత్ శర్మ, తన క్రికెట్ కెరీర్‌లో తనకు మద్దతు ఇచ్చిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు. దూరదర్శన్ స్పోర్ట్స్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో షేర్ చేసిన వీడియోలో, రోహిత్ శర్మ మాట్లాడుతూ, “పద్మశ్రీని అందుకోవడం నాకు , నా కుటుంబానికి చాలా ప్రత్యేకమైన క్షణం. ఈ గౌరవం కల్పించిన భారత ప్రభుత్వానికి ధన్యవాదాలు. నా కెరీర్‌లో ముఖ్యమైన పాత్ర పోషించిన వారందరికీ నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. నా దేశం కోసం మ్యాచ్‌లు ఆడుతూనే ఉంటాను, ట్రోఫీలు గెలవడానికి నేను ఎల్లప్పుడూ ప్రయత్నిస్తాను. ధన్యవాదాలు. జై హింద్.” అని ఆ వీడియోలో ఉంది. రోహిత్ శర్మ ఏప్రిల్ 30, 1987న మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జన్మించాడు. రోహిత్ శర్మ భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, అతని పవర్‌ఫుల్ ఫోర్లు, సిక్సర్ల కారణంగా “హిట్‌మ్యాన్” అనే పేరును అభిమానులు పెట్టారు. రోహిత్ శర్మ జూన్ 23, 2007న ఐర్లాండ్‌తో జరిగిన వన్డే ద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. అతను సెప్టెంబర్ 19, 2007న తన తొలి ౨20 అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. 2013లో టెస్ట్ అరంగేట్రం చేశాడు. గత 18 సంవత్సరాలుగా అంతర్జాతీయ క్రికెట్ ఆడుతున్న రోహిత్ శర్మ ౨20, టెస్ట్ ఫార్మాట్ల నుంచి రిటైర్ అయ్యాడు. 2024 టీ20 ప్రపంచ కప్ ఫైనల్లో భారత్ విజయం సాధించిన తర్వాత జూన్ 29న రోహిత్ శర్మ టీ20 ప్రపంచ కప్ నుంచి రిటైర్ అయ్యాడు. తన 159 మ్యాచ్‌ల టీ20 కెరీర్‌లో 4,231 పరుగులు చేశాడు. ఐదు సెంచరీలు, 32 హాఫ్ సెంచరీలు కూడా చేశాడు. టెస్ట్ క్రికెట్‌లో 12 సెంచరీలు, 18 హాఫ్ సెంచరీలతో 4,301 పరుగులు కూడా చేశాడు. మే 7, 2025న ఆయన టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యారు. రోహిత్ శర్మ నాలుగు ఐసిసి ట్రోఫీలను గెలుచుకున్నాడు. వాటిలో రెండు కెప్టెన్‌గా వచ్చాయి. అతను 2007 టి 20 ప్రపంచ కప్ గెలిచిన భారత జట్టులో భాగం. రోహిత్ 2013 ఛాంపియన్స్ ట్రోఫీని కూడా గెలుచుకున్నాడు. కెప్టెన్‌గా, అతను 2024 టి 20 ప్రపంచ కప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకున్నాడు. రోహిత్ శర్మ ఇప్పటికీ వన్డే క్రికెట్‌లో దూకుడుగా ఆడుతున్నాడు. తన 279 మ్యాచ్‌ల వన్డే కెరీర్‌లో, అతను 33 సెంచరీలు, 61 హాఫ్ సెంచరీలతో సహా 11,516 పరుగులు చేశాడు.



# పాకిస్థాన్ నీచపు బుద్దే అంత!!

### టీమిండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నామని ప్రకటించిన పాకిస్థాన్‌పై టీమిండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. పాకిస్థాన్ నీచపు బుద్దే ఈ వివాదానికి కారణమని తెలిపాడు. నాలుగు రోజుల్లో పాక్ దారికొస్తుందని అభిప్రాయపడ్డాడు. కచ్చితంగా భారత్, పాక్ మ్యాచ్ జరుగుతుందని, ఆ మ్యాచ్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని తెలిపాడు.భద్రతా కారణాల నేపథ్యంలో భారత్‌లో పర్యటించలేమని, తమ మ్యాచ్‌లను శ్రీలంకకు తరలించాలని బంగ్లాదేశ్ చేసిన విజ్ఞప్తిని ఐసీసీ తోసిపుచ్చింది. దాంతో ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 నుంచి బంగ్లాదేశ్ తప్పుకోగా.. ఆ జట్టు స్థానంలో స్కాట్లాండ్‌కు ఐసీసీ అవకాశం కల్పించింది. అయితే ఈ నిర్ణయాన్ని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తప్పుబట్టింది. బంగ్లాదేశ్‌కు సంఘీభావంగా భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించింది.తాజాగా ఈ వ్యవహారంపై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన అశ్విన్.. పాకిస్థాన్ తీరును తప్పుబట్టాడు. ‘వందకు 100 శాతం భారత్, పాకిస్థాన్ మ్యాచ్ జరుగుతుంది. మరో నాలుగైదు రోజుల్లో పాకిస్థాన్ దారికొస్తుంది. భారత్, పాక్ మ్యాచ్ చూడాలని నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. ఒకవేళ భారత్‌తో మ్యాచ్ ఆడకుంటే పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకే భారీ నష్టం వాటిల్లుతుంది. బ్రాడ్‌కాస్టర్లు పెద్ద మొత్తాల్లో నష్టపోతారు. మిగతా బోర్డులు కూడా ఇబ్బంది పడాల్సి వస్తుంది.ఐసీసీ మీటింగ్‌లో కూడా ఈ విషయం ప్రస్తావనకు వస్తుంది. పీఎస్ఎల్ కోసం విదేశీ ఆటగాళ్లకు ఎన్ఓసీలు రావు. మిగతా క్రికెట్ బోర్డులు కూడా పాకిస్థాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తాయి. ఇప్పటికే ఇరు దేశాల క్రికెట్ బోర్డుల ఒప్పందాల్లో భాగంగా తటస్థ వేదికల్లో తలపడుతున్నాయి. కాబట్టి ఓ ప్రత్యర్థితో నేను ఆడను అనడం ఆమోదయోగ్యం కాదు. పాకిస్థాన్‌కు పాకిస్థానే పెద్ద శత్రువు. దీనంతటికీ వారి నీచపు బుద్దే కారణం.’అని అశ్విన్ అభిప్రాయపడ్డాడు.భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న ఐసీసీ టీ20 ప్రపంచకప్ టోర్నీ ఆదివారం ప్రారంభం కానుంది. ఈ టోర్నీలో మొత్తం 20 జట్లు బరిలోకి దిగుతున్నాయి. ఆదివారం అమెరికాతో జరిగే తొలి మ్యాచ్‌తో టీమిండియా తమ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది.



# అవతార్ లెవల్లో వారణాసి మూవీ

**పదిహేనేళ్ల క్రితం ప్లాన్ చేస్తే ఇప్పుడు కుదరింది**

**ఈ సినిమాలో రాముడిగా మహేశ్ బాబు కనిపిస్తారు**

**అత్యద్భుత దృశ్యకావ్యంగా మూవీని విడుదల చేస్తున్నాం**

**అంతర్జాతీయ మీడియాతో రాజమౌళి, మహేశ్ బాబు**

రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా రానున్న 'వారణాసి' ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతోంది. ఎన్నో రోజుల నుంచి అప్‌డేట్స్ కోసం ఎదురుచూసిన అభిమానులకు చాలా విశేషాలు వచ్చేశాయి. చిత్రబృందం ఓ హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో 'వారణాసి' గురించి పంచుకుంది. దీంతో ఈ చిత్రం ఒక్కసారిగా సోషల్‌మీడియాలో ట్రెండ్ అవుతోంది. రాముడిగా మహేశ్‌బాబు కనిపించనున్నట్లు అధికారికంగా వెల్లడించారు. ఇక రాజమౌళి ఈ సినిమా నిడివితో పాటు 'అవతార్'తో పోల్చడం గురించి మాట్లాడారు. నాకు ఉన్న కొన్ని కమిట్‌మెంట్‌ల కారణంగా మహేశ్‌బాబుతో సినిమా ఆలస్యం అయింది. లేదంటే 15 ఏళ్ల క్రితమే తీసేవాడిని. ఇప్పుడు వారణాసిని భారీ స్థాయిలో విడుదల చేస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఐమ్యాక్స్‌లలో సందడి చేయనుంది. నేను సినిమాలు ఆలస్యం చేస్తాననే చెడ్డపేరు ఉంది. ప్రొడక్షన్ పనులు లేట్ చేస్తానని వాయిదాలు వేస్తానని అంటారు. ఈ విషయంలో నెటిజన్లు కూడా చాలాసార్లు కామెంట్స్ చేశారు. 'వారణాసి' 3.20 గంటల నిడివితో విడుదలవుతుంది. ఇంత ఎక్కువ నిడివిలో మూడు నిమిషాలు ఆసక్తిగా లేకపోయినా వెంటనే ఆడియన్స్ ఫోన్ తీసుకుంటారు. మేం అందుకే చాలా జాగ్రత్తగా ఎక్కడా బోర్ కొట్టకుండా దీన్ని రూపొందిస్తున్నాం. ప్రేక్షకుడికి ప్రతి క్షణం ఆసక్తి కలిగేలా.. కొత్త అనుభవాన్ని ఇచ్చేలా దీన్ని తీర్చిదిద్దుతున్నాం అని రాజమౌళి తెలిపారు. హాలీవుడ్ దర్శకుడు జేమ్స్ కామెరూన్ సృష్టించిన ప్రపంచం 'అవతార్'తో రాజమౌళి 'వారణాసి'ని పోల్చడంపై ఆయన మాట్లాడారు. అలాంటి వ్యక్తితో పోల్చడాన్ని చాలా గౌరవంగా భావిస్తున్నా. కానీ, ఆయనతో నన్ను పోల్చొద్దు. ఆయన ఒక శిఖరం. ఆయన మాస్టర్. నేను ఇంకా విద్యార్థినే. 'వారణాసి'లో 25 నిమిషాలు పురాణాలపై చిత్రీకరించాం. ప్రేక్షకులు ఎప్పటికీ ఆ సన్నివేశాలను మర్చిపోలేరు. ప్రస్తుతం ఇంతవరకూ మాత్రమే చెప్పగలను అని దర్శకధీరుడు తెలిపారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 7న



ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇక ఈ సినిమాలో మహేశ్ బాబుతో పాటు ప్రియాంక చోప్రా కూడా ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. దయచేసి నాకు ఈ సినిమాలో డ్యాన్స్ వేసే అవకాశం ఇవ్వండి. మంచి పాట ఉండేలా చూడండి' అని చెప్పాని ప్రియాంక అన్నారు. ఈ సినిమాలో వారి పాత్రల దగ్గర నుంచి కథ ఎలా మొదలైంది వరకూ మహేశ్ బాబు విశేషాలు తెలిపారు. 15 ఏళ్ల కిత్రమే రాజమౌళి దర్శకత్వంలో చేయాల్సిఉంది. ఇప్పటికి అది కుదిరింది. 'ఆర్ఆర్ఆర్' పూర్తయిన తర్వాత ఏడాది పాటు దీని స్క్రిప్ట్ గురించి ఆలోచించారు. నన్ను ఆఫీసుకు పిలిచి 'వారణాసి' స్క్రిప్ట్ గురించి చెప్పారు. కథ విని ఆశ్చర్యపోయాను. ఇప్పటివరకూ రాజమౌళి చేసిన అన్ని చిత్రాల కంటే ఇది భిన్నంగా ఉంటుంది. ఇందులో ఎన్నో అంశాలు ఉన్నాయి. యాక్షన్, అడ్వెంచర్, పురాణాలు, టైమ్ ట్రావెల్.. ఇలా ఎన్నో ఉన్నాయి. రాజమౌళి అభిమానిగా ఈ సినిమా కోసం నేనూ ఆసక్తిగా ఉన్నాను. ఇందులో హీరోగా చేయడానికి మొదట్లో భయపడ్డాను. రాజమౌళి కథను వివరించిన విధానం నా భయాన్ని పోగొట్టిందని మహేశ్ బాబు అన్నారు. 'వారణాసి'లో లుక్స్ కోసం ఎన్నో రిహార్సల్స్ చేశాం. 2024 నుంచి ఈ పనిలోనే ఉన్నాం. గతేడాది జర్మనీ కూడా వెళ్లాం. నేను ఇందులో రాముడి పాత్ర పోషించాను. రాముడు అంటేనే హుందాతనం.. ఆయనకు ప్రత్యేకమైన భంగిమ ఉంటుంది. నిలబడే విధానం దగ్గర నుంచి పాత్రలో నటించడం వరకూ ఎన్నో రిహార్సల్స్ చేశాం. 2,3 నెలలు దానికోసమే కష్టపడ్డాం. రాజమౌళి నేను పరిగెత్తే విధానాన్ని కూడా మార్చారు. దానికోసం 6 నెలలు శిక్షణ తీసుకున్నాను. సినిమాలో రెండు షాట్ల కోసం ఇదంతా చేశాం. ఆయనకు సినిమాపై ఉన్న శ్రద్ధ ఎలాంటిదో చెప్పడానికి ఈ ఒక్క విషయం చాలు. ఈ సినిమా భారీస్థాయిలో విడుదలవుతుంది. 'వారణాసి' లో విలన్ పాత్ర కోసం మలయాళ స్టార్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్‌ను ఎంపిక చేయడం సినీ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీసింది. ఈ సినిమాలో పృథ్వీరాజ్ 'కుంభ' అనే ప్రతినాయక పాత్రలో కనిపించనున్నారు. తన కెరీర్‌లో ఇదే అత్యంత విభిన్నమైన, అంచనా వేయలేని పాత్ర అని ఆయన తెలిపారు. ఈ కుంభ క్యారెక్టర్ పూర్తిగా గ్రే షేడ్స్‌తో సాగుతుందని చెప్పారు. ఎప్పుడు ఏం చేస్తాడో ప్రేక్షకులు ఊహించలేని విధంగా ఈ పాత్రను డిజైన్ చేసినట్లు వెల్లడించారు. తన నిజజీవితానికి పూర్తిగా భిన్నమైన డార్క్ రోల్ కావడం వల్ల ఇది తనకు పెద్ద ఛాలెంజ్‌గా మారిందన్నారు. అత్యాధునిక టెక్నాలజీతో కూడిన వీల్‌చైర్, 'డాక్టర్ ఆక్టోపస్' తరహాలో రోబోటిక్ చేతులు వంటి ఎలిమెంట్స్‌తో పృథ్వీరాజ్ లుక్ భయానకంగా ఉండనుందని సమాచారం. కేవలం కళ్లతోనే భయపెట్టే విధంగా ఈ పాత్రను డిజైన్ చేశారనే ప్రచారం జరుగుతోంది. భారతీయ సినిమాల్లో ఇప్పటివరకు చూడని సైకలాజికల్ విలన్‌గా 'కుంభ' నిలుస్తాడని సినీ వర్గాలు భావిస్తున్నాయి. మొత్తానికి 'వారణాసి'లో హీరో మహేష్ బాబు పోషిస్తున్న 'రుద్ర' పాత్రకు సమానంగా నిలిచే 'కుంభ' విలన్ పాత్ర సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచే అవకాశముంది.



# బైకర్‌లో రాజశేఖర్ పవర్‌ఫుల్ రోల్

ఒకప్పుడు టాలీవుడ్‌లో యాక్షన్ హీరోగా, యాంగ్రీ స్టార్‌గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రాజశేఖర్ కొంతకాలం విరామం తర్వాత మళ్లీ ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. ఈసారి హీరోగా కాకుండా పవర్‌ఫుల్ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించడంతో సినీ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. శర్వానంద్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'బైకర్' సినిమాలో రాజశేఖర్ కీలక పాత్ర పోషిస్తున్నారు. బైక్ రేసింగ్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రం ఏప్రిల్ 3న విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై మంచి అంచనాలు తీసుకురాగా, తాజాగా మేకర్స్ రాజశేఖర్ పాత్రకు సంబంధించిన 'బు÷-లలెట్ సునీల్' గ్లింప్స్ విడుదల చేశారు. ఈ గ్లింప్స్‌లో రాజశేఖర్‌ను ఓ మాజీ పవర్‌ఫుల్ బైక్ రేసర్‌గా చూపిస్తూ స్టైలిష్ లుక్, గంభీరమైన ప్రెజెన్స్‌తో ఆకట్టుకున్నారు. కొన్నేళ్ల తర్వాత ఆయనను ఇంత ఎనర్జిటిక్‌గా, మాస్ షేడ్ ఉన్న పాత్రలో చూడబోతున్నామనే సంకేతాలు ఈ వీడియో ఇచ్చింది. గ్లింప్స్ విడుదలైన వెంటనే సోషల్ మీడియాలో మంచి స్పందన లభిస్తోంది. రాజశేఖర్ స్క్రీన్ ప్రెజెన్స్, బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డెలివరీ మళ్లీ పాత రోజుల్ని గుర్తు చేస్తున్నాయని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. 'ఇది రాజశేఖర్‌కు గ్యారెంటీ కంబ్యాక్ మూవీ అవుతుంది' అంటూ ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో ఆయన కనిపించడమే సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. శర్వానంద్‌తో పాటు రాజశేఖర్ లాంటి సీనియర్ నటుడు కీలక పాత్రలో కనిపించడం సినిమాకు అదనపు బలం అవుతుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. యూత్‌కు దగ్గరైన బైక్ రేసింగ్ కథతో పాటు అనుభవజ్ఞులైన నటుల ప్రెజెన్స్ ఉండటంతో 'బైకర్' మూవీపై అంచనాలు క్రమంగా పెరుగుతున్నాయి.

# తక్షకుడిగా వస్తున్న ఆనంద్ దేవరకొండ



యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న సరికొత్త యాక్షన్ థ్రిల్లర్ 'తక్షకుడు'. గతంలో 'మిడిల్ క్లాస్ మెలోడీస్' వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాన్ని అందించిన దర్శకుడు వినోద్ అనంతోజు, ఆనంద్ దేవరకొండ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా టీజర్‌ను చిత్రయూనిట్ తాజాగా విడుదల చేసింది. టీజర్ చూస్తుంటే ఇది పక్కా రివెంజ్ డ్రామాగా కనిపిస్తోంది. పెళ్లయిన రోజే తన కుటుంబాన్ని కోల్పోయి, తీవ్ర గాయాలతో అడవిలో పడి ఉన్న యువకుడిని స్థానికులు కాపాడటం, ఆ తర్వాత తన పతనానికి కారణమైన వారిపై అతను తీర్చుకునే ప్రతీకారమే ఈ చిత్ర కథాంశమని అర్థమవుతోంది. ఈ సినిమాలో ఆనంద్ దేవరకొండ మునుపెన్నడూ లేని విధంగా చాలా ఇంటెన్స్ మరియు సీరియస్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఆయన డైలాగ్ డెలివరీ, బాడీ లాంగ్వేజ్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తున్నాయి. ఇక 'లాపతా లేడీస్' ఫేమ్ నితాన్షీ గోయల్ ఈ చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అవుతుండగా, కాలకేయ ప్రభాకర్ కీలకమైన నెగటివ్ రోల్‌లో నటిస్తున్నారు. సితార ఎంట్టంల్గ÷న్మెంట్స్ నిర్మించిన ఈ చిత్రం నేరుగా నెట్‌ఫ్లిక్స్‌లో తెలుగుతో పాటు ప్రధాన భారతీయ భాషల్లో విడుదల కానుంది. ప్రస్తుతం ఈ టీజర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ సినిమాపై అంచనాలను పెంచుతోంది.

# చిరుమూవీలో సారా అర్జున్ ?

మన శంకర వరప్రసాద్ సినిమాతో మెగాస్టార్ చిరంజీవి బ్లాక్ బస్టర్ అందుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమా అనంతరం సమ్మర్‌లో అతడి విశ్వంభర చిత్రం కూడా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమా తర్వాత బాబీతో మెగా 158 సినిమా చేయ-ంబోతున్నాడు చిరు. ఈ ప్రాజెక్ట్ గురించి ఒక ఆసక్తికరమైన వార్త ఫిలిం నగర్ వర్గాల్లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రంలో చిరంజీవి కుమార్తెగా ఒక కీలక పాత్ర కోసం 'పొన్నియిన్ సెల్వన్' ఫేమ్, ధురంధర్ సినిమా సారా అర్జున్ పేరును దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం. ఈ పాత్ర సినిమాలో అత్యంత కీలకం కానుందని తెలుస్తుంది. అయితే దీనిగురించి త్వరలోనే అధికారిక ప్రకటన రాబోతుంది. మరోవైపు చిరంజీవి కెరీర్‌లో ఇదొక ప్రత్యేకమైన మూవీగా నిలిచిపోతుందని మెగా అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రాడక్షన్ పనులు శరవేగంగా జరుగుతుండగా కన్నడ నిర్మాణ సంస్థ కేవిఎన్ ప్రోడక్షన్ బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది.



Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463